- కార్మికుల శ్రమను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు లేబర్ కోడ్స్
- మోదీ ప్రభుత్వం లేబర్ కోడ్ల వల్లే తెలంగాణలో 10 గంటల పని విధానం
- కనీస వేతనం 26,000 ఉండాల్సిందే
- సంగారెడ్డి జిల్లాలో 90 శాతం పరిశ్రమల్లో ఉత్పత్తి బంద్
- సమ్మెలో కదం తొక్కిన వేలాది కార్మికులు
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడించిన కార్మికులు
- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు

### కేంద్రం మెడలు వంచే వరకు
# పోరాటం ఆగదు

లేబర్ కోడ్లు రద్దు చేయకపోతే తరిమికొడతాం



5

తెలుగు డిజిటల్ దినపత్రిక
సిరి
...People Voice | www.siridaily.com
గురువారం, జులై 10, 2025 | సంపుటి-1 సంచిక-210 పేజీలు-14
The Largest Readers Local Digital Daily






# అవంతికకు అధికారుల అండ!

## అక్రమార్కుల ప్రలోభాలకు లోనై ప్రజల ప్రాణాలతో చెలగాటం

- వరద కాల్వ మల్లింపులో ఇరిగేషన్, రెవెన్యూ శాఖల దొంగాట
- విలేజ్ మ్యాప్‌లో సర్‌ప్లస్ కాల్వ.. అధికారుల రిపోర్టులో ఫీల్డ్ ఛానల్
- జాయింట్ సర్వే చేసినా అవంతికకే వత్తాసు
- అవంతిక అక్రమాణలకు చెక్ పెట్టేదెవరు?







కంచె చేను మేసింది అన్న చందంగా తయారైంది అధికారల తీరు. ఎక్కడైనా అక్రమాలు జరిగితే స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అధికారులే వారికి వత్తాసు పలికితే ఇక సమాజంలోని వ్యవస్థలపై ప్రజలకు నమ్మకం ఎలా ఏర్పడుతుందో వారే చెప్పాలి... ప్రజాస్వామ్యంలో మన కోసం మనం ఏర్పాటు చేసుకున్న అధికార యంత్రాంగాలు మనల్ని కాపాడే విధంగా ఉండాలి గానీ అమాయక ప్రజలను నట్టేట ముంచేలా ఉండకూడదు... సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అవంతిక ప్రైడ్ వాల్స్ విషయంలో అధికారుల తీరు ఎందుకు వక్రబుద్ధిగా మారిందో ఎవ్వరికీ అర్థం కాని పరిస్థితి. సదరు సంస్థ చేస్తున్న అక్రమాలను అడ్డుకోవాల్సిన అధికారులు అవంతికకు అనుకూలంగా పావులు కదపడం చూస్తే ప్రతి ఒక్కరు ఆశ్చర్యానికి గురి కాక తప్పదు. దశాబ్దాలుగా ఉన్న వరద కాల్వను అవంతిక దారి మళ్లించి దాని స్వరూపాన్నే ప్రశ్నార్థకం చేసి ఇప్పటికే పాపం మూటగట్టుకుంది.. అవంతికకు స్థానిక అధికారులు సైతం కొండంత అండగా నిలుస్తున్నారు. అవంతిక ప్రైడ్ వాల్స్ ఆది నుండి అక్రమ పద్ధతిని అవలంభిస్తున్నా స్పందించాల్సిన శాఖలు సదరు నిర్మాణ సంస్థకే అండగా నిలవడంపై పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. తమ జేబులు నింపుకోవడానికి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారనే విమర్శలు ఎక్కువయ్యాయి.

(రామచంద్రాపురం-సిరిన్యూస్)

వివరాలు 3లో



### పాఠశాలలో సౌకర్యాలు
# ఎలా ఉన్నాయి

- అన్ని వసతులు అందుతున్నాయా
- భోజనం బాగుంటుందా
- విద్యార్థులతో కలెక్టర్ మాటామంతి
- మెనూ ప్రకారం భోజనం అందించాలి
- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య


2

### అన్నదాత
# జాగ్రత్త

రైతుల ప్రాణాలంటే అంత అలుసా

- యమపాశాలుగా మారిన విద్యుత్ తీగలు
- తీగలు గాలిలో ప్రాణాలు అర చేతిలో
- మా ప్రాణాలు కాపాడండి సారు
- వర్షాకాలంలో విద్యుత్ వైర్లతో పైలం అంటున్న అధికారులు

4



### చేతులెత్తేసిన
# అధికారులు

- సిగాచి పరిశ్రమ పేలుడు ఘటనలో ఆచూకీ లభించని 8 మంది కార్మికులపై కీలక నిర్ణయం

2



- అన్ని వసతులు అందుతున్నాయా
- భోజనం బాగుంటుందా
- విద్యార్థులతో కలెక్టర్ మాటామంతి
- మెనూ ప్రకారం భోజనం అందించాలి
- కేజీబీవీ బాలికల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



# పాఠశాలలో సౌకర్యాలు ఎలా ఉన్నాయి

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 9 (సిరి న్యూస్) :** జహీరాబాద్ మండల హోతి గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను (మైనారిటీ) జిల్లా కలెక్టర్ ప్రావీణ్య బుధవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం క్లాస్ రూములను పరిశీలించిన కల్లెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు అందరికి అందాయా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల్లో ఆసక్తి పెంచేందుకు నూతన శైలి బోధనా పద్ధతులు పాటించాలంటూ ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా గణిత శాస్త్రం, సైన్స్, ఇంగ్లీష్ వంటి ముఖ్యమైన సబ్జెక్టుల్లో పిల్లలకు ఆత్మవిశ్వాసం పెంపొందించేలా బోధన జరగాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న వసతులు, భోజన సదుపాయాలపై కలెక్టర్ పరిశీలించారు. వంటగదిని తనిఖీ చేసి, అక్కడ శుభ్రత పరిస్థితులు, భోజన పదార్థాల నాణ్యతను పరిశీలించారు. ప్రత్యేకంగా మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులతో కలసి భోజనం చేశారు. భోజన రుచి, నాణ్యత, వంటి అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. కలెక్టర్, విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలకు అనుగుణంగా మెనూప్రకారం భోజనం అందించాలిని ఆదేశించారు. ఆపై స్టోర్ రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్, నిత్యవసర సామాగ్రి నిల్వలు, నిల్వ విధానాలపై అధికారుల పలు సూచనలు చేశారు. అన్నివస్తువులు సక్రమంగా నిల్వ చేయాలనీ, ఉపయోగించిన పదార్థాలపై స్పష్టమైన రికార్డులు ఉండాలన్నారు. ఉపాధ్యాయులు మరింత బాధ్యతగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఆర్ డి ఓ రాంరెడ్డి, తహసీల్దార్ దశరథ్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిమ్జ్ భూ సేకరణలో వేగం పెంచాలి

## సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 9 (సిరి న్యూస్) :** జహీరాబాద్‌లో ఏర్పాటవుతున్న నిమ్జ్ కి సంబంధించి భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం జహీరాబాద్ ఆర్డీవో కార్యాలయంలో నిమ్జ్ ప్రత్యేక అధికారి రాజు, ఆర్డీవో రామిరెడ్డి, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ నిమ్జ్ ప్రాజెక్టు ఫేస్-1కు అవసరమైన భూమి సేకరించాల్సి ఉందని దాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ఫేస్ వన్ లో మొత్తం 3,240 ఎకరాల భూమి అవసరం కాగా, ఇప్పటివరకు 2,888 ఎకరాల భూమి మాత్రమే స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మిగిలిన భూసేకరణ ఇంకా పూర్తికాలేదని, సంబంధిత గ్రామాల రైతులు, భూమి యజమానులతో సన్నిహితంగా చర్చించి సమస్యలను పరిష్కరించి భూసేకరణను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు.నిమ్జ్ ద్వారా పరిశ్రమలు, ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలు కలుగుతాయని పేర్కొన్నారు. భూముల విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలన్నారు.



# ఆచూకీలేని 8 మంది మృతదేహాలు

## ప్రభుత్వానికి నివేదిక పంపనున్న జిల్లా అధికారులు

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 9 (సిరి న్యూస్):** పటాన్చెరువు మండలం, పాశ మైలారం, సిగాచి పరిశ్రమలో జరిగిన భారీ ప్రమాదంలో మృతి చెందిన 8 మంది కార్మికుల మృతదేహాల గుర్తింపు ఇంకా పూర్తి కాలేదని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో 44 మంది మృతిచెందినట్టు నిర్ధారించడం జరిగింది. మృతదేహాలను, అవశేషాలను కుటుంబ సభ్యులకు అప్పగించి, వారివారి స్వగ్రామాలకు రవాణా సౌకర్యాలు ఏర్పాటుచేసి పంపించడం జరిగింది. 14 మంది వివిధ ఆసుపత్రులలో మెరుగైన చికిత్స అందజేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు గుర్తించి 44 మంది మృతదేహాలు మృతుల కుటుంబాలకు అందజేసినట్లు తెలిపారు. ఇంకా 8 మంది మృతదేహాలు గుర్తించాల్సి ఉందన్నారు. రిస్క్యూ ఆపరేషన్ లో భాగంగా ఇప్పటివరకు మృతులకు సంబంధించి 70 మానవ శరీర అవశేషాలు, డిఎన్ఏ పరీక్షకు పంపించడం జరిగింది అని అన్నారు. పంపినటువంటి శాంపిల్స్ లో ఇప్పటివరకు 67 సాంపుల్స్ నిర్ధారణ, ముందు గుర్తించి మృతుల గుర్తులతో సరిపోలుతున్నాయి అన్నారు. మిగిలిన 8 మంది మృతులకు సరిపోయే ఆధారాలు ఇంకా దొరకలేదన్నారు. సంఘటన స్థలంలో లభ్యమైన అవశేషాలతో వీరి డీఎన్ఏ నమూనాలు ఏవీ సరిపోలలేదని ఇప్పటి వరకు అందినసమాచారం మేరకు వీరి కుటుంబ సభ్యలకు తెలియజేయడం జరిగింది. వీరిని ఆచూకీలభ్యం కానీ మృతులుగా పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ విషయం రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నట్లు తెలిపారు. తదుపరి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు నిర్ణయం తీసుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు .ఈ విషయాన్ని మృతుల కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ద్వారా తెలియజేయడం జరుగుతుందన్నారు. ఆచూకీ దొరకని 8 మృతుల గురించి వెతకటానికి ఇంకా కృషి చేస్తున్నామని వారి కుటుంబ సభ్యులకు తెలియజేసారు. ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆదేశాలమేరకు జిల్లా కలెక్టర్ బుధవారం వారికీ తాత్కాలిక పరిహారం క్రింద ఆచూకీ దొరకని కుటుంబాలకు, వారి స్వస్థలానికి వెళ్ళడానికి వారి కుటుంబానికి ఆసరాగా నిలవడానికి కంపెనీ వారిని ఒప్పించి, కంపెనీ తరపున 15 లక్షల రూపాయలు మృతులయొక్క కుటుంబాలకు అందజేయడం జరిగిందని, అలాగే రవాణా ఖర్చులు కూడా అందజేయడం జరిగిందని జిల్లా కల్లెక్టర్ తెలిపారు.

# చేతులెత్తేసిన అధికారులు

- సిగాచి పరిశ్రమ పేలుడు ఘటన
- ఆచూకీ లభించని 8 మంది కార్మికులపై అధికారుల కీలక నిర్ణయం

**పటాన్ చెరువు/అమీన్ పూర్, సిరి న్యూస్)** సిగాచి పరిశ్రమ లో జరిగిన పేలుడు లో ఇంకా మిగిలిన ఆ 8 మంది ఆచూకీ లభించడం అసాధ్యమని అధికారులు బుధవారం తేల్చి చెప్పారు. వీరిలో రాహుల్, శివాజీ, వెంకటేష్, విజయ్, అఖిలేష్, జస్టిన్, రవి, ఇర్ఫాన్ లు ఉన్నారు. వీరంతా ప్రమాద సమయంలో కాలి బుడిదై ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వీరికి సంబందించిన వారి వద్ద నుండి ఇప్పటికి 100 కి పైగా శాంపిల్స్ సేకరించారు. అయితే ఎవరి తో ను ఏ ఒక్కరి డి ఎన్ ఏ మ్యాచ్ కాలేదు. ఇలా మ్యాచ్ కాని డిఎన్ఏ 8 మంది కార్మికుల కుటుంబ సభ్యులను కంపెనీ ఆవరణలో నుండి ఇంటికి వెళ్లిపోవాలని అధికారుల ఆదేశించారు. వీరిని 3 నెలల తర్వాత తిరిగి రావాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ సూచించారు. సంఘటన స్థలం లో అయన పర్యటించారు. అప్పటి వరకు రాష్ట్ర, కేంద్ర హోం శాఖలతో సంప్రదింపులు జరుపుతామని వారు తెలిపారు.









# అవంతికకు అధికారుల అండ!


- వరద కాల్వ మళ్లింపులో ఇరిగేషన్, రెవెన్యూ శాఖల దొంగాట
- విలేజ్ మ్యాప్‌లో సర్‌ప్లస్ కాల్వ.. అధికారుల రిపోర్టులో ఫీల్డ్ ఛానల్
- జాయింట్ సర్వే చేసినా అవంతికకే వత్తాసు
- అవంతిక అక్రమాణలకు చెక్ పెట్టేదెవరు?

**అక్రమార్కుల ప్రలోభాలకు లోనై ప్రజల ప్రాణాలతో చెలగాటం**

**కంచె చేను మేసింది అన్న చందంగా తయారైంది అధికారల తీరు. ఎక్కడైనా అక్రమాలు జరిగితే స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అధికారులే వారికి వత్తాసు పలికితే ఇక సమాజంలోని వ్యవస్థలపై ప్రజలకు నమ్మకం ఎలా ఏర్పడుతుందో వారే చెప్పాలి... ప్రజాస్వామ్యంలో మన కోసం మనం ఏర్పాటు చేసుకున్న అధికార యంత్రాంగాలు మనల్ని కాపాడే విధంగా ఉండాలి గానీ అమాయక ప్రజలను నట్టేట ముంచేలా ఉండకూడదు... సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అవంతిక ప్రైడ్ వాల్స్ విషయంలో అధికారుల తీరు ఎందుకు వక్రబుద్ధిగా మారిందో ఎవ్వరికీ అర్థం కాని పరిస్థితి. సదరు సంస్థ చేస్తున్న అక్రమాలను అడ్డుకోవాల్సిన అధికారులు అవంతికకు అనుకూలంగా పావులు కదపడం చూస్తే ప్రతి ఒక్కరు ఆశ్చర్యానికి గురి కాక తప్పదు. దశాబ్దాలుగా ఉన్న వరద కాల్వను అవంతిక దారి మళ్లించి దాని స్వరూపాన్నే ప్రశ్నార్థకం చేసి ఇప్పటికే పాపం మూటగట్టుకుంది.. అవంతికకు స్థానిక అధికారులు సైతం కొండంత అండగా నిలుస్తున్నారు. అవంతిక ప్రైడ్ వాల్స్ ఆది నుండి అక్రమ పద్ధతిని అవలంభిస్తున్నా స్పందించాల్సిన శాఖలు సదరు నిర్మాణ సంస్థకే అండగా నిలవడంపై పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. తమ జేబులు నింపుకోవడానికి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారనే విమర్శలు ఎక్కువయ్యాయి.**

(రామచంద్రాపురం-సిరిన్యూస్)





## విలేజ్ మ్యాప్‌లో ఉన్న కాల్వ.. అధికారుల రిపోర్టులో మాయం

అమీన్‌పూర్ పట్టణంలోని సర్వే నంబర్లు 467, 468, 569, 470, 474, 475, 476, 477, 532, 535, 536 లలో ఒకప్పుడు పంట కాల్వలు ఉండేవి. అయితే వాటిలోని 467 సర్వే నంబర్ గుండా దాదాపు 18 మీటర్ల సర్‌ప్లస్ కాల్వ వెళ్తున్నట్లు విలేజ్ మ్యాప్‌లో స్పష్టంగా ఉంది. సర్వే నంబర్ 467 గుండా ప్రవహించే ఈ కాల్వ కొద్దిదూరం వెళ్లాక సర్వే నంబర్ 468, 470 లోకి ప్రవేశించి రెండు మత్తడి కాల్వలుగా విడిపోయింది. గ్రామనక్ష ప్రకారం రెండుగా విడిపోయిన కాల్వ అక్కడ 12 మీటర్ల వెడల్పు ఉండాలి. కానీ మన అధికారులు జాయింట్ సర్వే నిర్వహించి సర్‌ప్లస్ కాల్వను మాయం చేయడం అందరినీ విస్మయానికి గురి చేస్తోంది. ఈ విషయంలో స్థానిక ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు జాయింట్ సర్వే నిర్వహించి 18 మీటర్ల పెద్ద కాల్వ అటునుండి 12 మీటర్లుగా మార్చి మత్తడి కాల్వలను రికార్డుల్లో లేకుండా చేశారు. విలేజ్ మ్యాప్‌లో స్పష్టంగా ఉన్న ఈ సర్‌ప్లస్ కాల్వ అధికారులు సర్వే చేశాక కేవలం 3 మీటర్లకే కుంచించుకుపోవడం, అదికూడా సర్‌ప్లస్ కాల్వ నుండి ఫీడర్ ఛానల్ కాల్వగా మారడం చూసి అందరూ ముక్కన వేలుసుకుంటున్నారు.

## అవంతికకు అనుకూలంగా అధికారుల రిపోర్టు

అమీన్‌పూర్‌లో అవంతిక ప్రైడ్ వాల్స్ నిర్మిస్తున్న సర్వే నంబర్ల గుండా సర్‌ప్లస్ కాల్వ వెళ్తున్నా అధికారులు మాత్రం ఆ నిర్మాణ సంస్థకే అనుకూలంగా రిపోర్టులు తయారు చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. సర్‌ప్లస్ కాల్వలను దారి మళ్లించే అవకాశం లేకపోవడంతో సదరు సంస్థ అధికారుల సహకారంతో భారీ అక్రమానికి తెర తీసింది. సర్వే నంబర్ 467, 468, 470 లలో సర్‌ప్లస్ కాల్వ ఉండగా అక్కడ పొలాలకు వెళ్లే ఫీడర్ ఛానల్ కాల్వ మాత్రమే ఉందని అధికారులు రిపోర్టులో ఇచ్చి తద్వారా కాల్వను దారి మళ్లించే అవకాశాన్ని అవంతికకు కల్పించారు. ఫలితంగా బంధంకొమ్ము, కొత్త చెరువు, పెద్ద చెరువు లాంటి చెరువుల నుండి వచ్చే వరద నీటిని పంపిణీ చేసే భారీ మత్తడి కాల్వ అవంతిక వద్ద ఆక్రమణకు గురైంది. మరోవైపు రెండుగా విడిపోయిన కాల్వలను ఒక చిన్న కాల్వగా మార్చడమే కాకుండా ఎడమ వైపు ఉన్న కాల్వలను కుడి వైపుకు మార్చే భారీ కుంభకోణానికి అవంతిక



పాల్పడింది. అధికారుల అలసత్వం, ప్రలోభాల ఫలితంగా అవంతిక ఆడిన దొంగాటలో పూర్తిగా సఫలీకృతమైంది. అడ్డుకోవాల్సిన అధికారులే దీనికి అండగా నిలవడంతో అవంతిక దర్జాగా నిర్మాణాలు కొనసాగిస్తోంది.

## ప్రజల ప్రాణాలతో చలగాటమా...?

అవంతిక ప్రైడ్ వాల్స్ అనే నిర్మాణ సంస్థ అమీన్‌పూర్‌లోని సర్‌ప్లస్ కాల్వలను చెరబట్టడం వల్ల భవిష్యత్ వరద ప్రమాదాలకు బాటలు వేసిన విషయం స్పష్టమవుతోంది. ఆ ప్రాంతంలో ఎలాంటి వరద ప్రమాదాలు సంభవించినా దానికి కర్త, కర్మ, క్రియ అవంతికనే అనే పదం బలంగా వినిపిస్తోంది. ప్రస్తుతానికి కాల్వను దారి మళ్లించి తనకు అనుకూలంగా మార్చుకున్న అవంతిక భవిష్యత్‌లో వరదలు వస్తే ఎలా అనే ఆలోచనను మరవడం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడడమేనని పర్యావరణవేత్తలు అభిప్రాయ పడుతున్నారు. భారీ వర్షాలు కురిస్తే పైభాగంలో ఉన్న చెరువులన్నీ నిండిపోయి ఇప్పుడు అవంతిక ఆక్రమించిన సర్‌ప్లస్ కాల్వ గుండానే బయటకు వెళ్లాల్సి ఉంది. కానీ అవంతిక కాల్వ స్వరూపాన్ని పూర్తిగా మార్చి వేసి చిన్న ఫీడర్ ఛానల్‌గా దాన్ని దారి మళ్లించడంతో వరద నీరంతా జనావాసాల మధ్యకు వచ్చే ప్రమాదం ఉందని, దానివల్ల ఊహించని ప్రళయాన్ని అనుభవించాల్సి వస్తుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి విషయాల్లో ప్రభుత్వాలు, కోర్టులు కల్పించుకొని తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# అన్నదాత జాగ్రత్త

## రైతుల ప్రాణాలంటే అంత అలుసా

- యమపాషాలుగా మారిన విద్యుత్ తీగలు
- తీగలు గాలిలో ప్రాణాలు అర చేతిలో
- మా ప్రాణాలు కాపాడండి సారు
- వర్షాకాలంలో విద్యుత్ వైర్లతో పైలం అంటున్న అధికారులు

**నలుగురికి ఆహారం అందించే ఆహారిసని అందించే అన్నదాతకు తీరని కష్టం వచ్చింది. రాత్రి అనక పగలు అనక పంట పొలాల్లోనే కాలం వెల్ల విసే వీరునికి పొలాల్లోనే విద్యుత్ తీగలు యమపాషాలా మారాయి. అధికారుల నిర్లక్ష్యంతో రైతులకు ప్రాణ నష్టం తప్పడం లేదు పంటకు నీరు అందించేందుకు బోర్ల వద్ద వెళ్లాలంటే ప్రాణం అరచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది . ఇటీవలన వర్షాకాలాకే స్తంభాల వద్ద చేతికి అందే ఎత్తులో తీగలు ఏలాడుతూ ఉన్నా యి. పొలం పనులకు వెళ్లేందుకు రైతులు వెనుకాడుతున్నారు.**



**హత్నూర, జులై 9 (సిరి న్యూస్):** దౌల్తాబాద్ గ్రామంలో సుమారు వ్యవసాయ విద్యుత్ సర్వీసులు ఉన్నాయి. కాగా కొన్ని విద్యుత్ స్తంభాలు పూర్తిగా శిథిల వ్యవస్థకు చేరుకుంటే మరికొన్ని గాలులలు వంగి పోయాయి. మరికొన్ని చోట్ల అనేక అతు కులు వేసిన తీగలు ఎప్పుడు తెగిపోతాయని భయపడుతున్నారు. దీంతో రైతులు పొలం వద్దకు వెళ్లాలంటే జంకుతున్నారు.పంట పొలాల్లో ఎక్కడి అక్కడ తీగలు వంగిపోవడంతో నిత్యం పొలం పనుల కోసం వెళ్లిన రైతులు తిరిగి వస్తారో రారో కూడా తెలియని పరిస్థితి ఉంది. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా అన్నదాతలకు వారి ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. పొలాల్లోని లోని విద్యుత్ తీగలు రైతన్నకు యమపాషాలుగా మారుతున్నాయి. మండలంలో, జిల్లాలో వరుసగా విద్యుత్ మరణాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత శాఖ మాత్రం నిర్లక్ష్యం వినడం లేదని అన్నదాతలు ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు.

### –యమపాషాలుగా మారిన విద్యుత్ తీగలు

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ (కొత్తపేట) గ్రామంలో సర్వేనెంబర్ 11, 12 లో ఇటీవల వర్షాకాలం వల్ల లేదా శిథిల వ్యవస్థలో చేరి వరి చేనులో స్తంభాల నుండి వైర్ తీగలు కిందికి ఏలాదుతున్నాయి. బోరు మోటర్ మరమ్మత్తులు చేసే చోట పంట కోసం దున్నేచోట విద్యుత్ తీగలు కిందికి ఏలాడుతూ మనుషులకు తాకే విధంగా ఉన్నాయని పలుమార్లు సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన పని చేయడం లేదని రైతు మహిళ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొలంలో విద్యుత్ వల్ల రైతులు ప్రాణాలకు భరోసా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తూ, కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితుల్లో పంటలకు నీరు పారు పెట్టడానికి వచ్చాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు. ఎండలు కొట్టే సమయంలో రైతులు పంటలు పండించాలంటే పూర్తిగా బావులపై ఆధార పడి బతకాల్సిందే. ఎటు చూసినా రైతులకు ఇబ్బంది. కొన్ని రోజులుగా విద్యుత్ కోతల పేరగడంతో రైతుల గుండెల్లో భయం మొదలవుతుంది. వ్యవసాయాన్ని విద్యుత్ ఇస్తున్నామని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం చెప్పినా సమస్యలు వచ్చినప్పుడు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్న అధికారులు.

### –తీగలు గాలిలో, ప్రాణాలు ఆర చేతిలో

ప్రధానంగా మండలంలోని కాసాలా, దౌల్తాబాద్, నస్తీపూర్ మంగాపూర్, కొన్యాల, పన్యాల, వడ్డేపల్లి గ్రామాలలో అడవి ప్రాంతాలలో, పంట పొలాలలో కరెంటు తీగలు చెట్లకు తగులుతూన్నాయి. దిగువకు విద్యుత్ తీగలు వేలాడుతుండడంతో ట్రాక్టర్, గుంతకల్లు, నాగలి దుక్కులకు ఇబ్బంది ఏర్పడుతుందని రైతులు చెబుతున్నారు. కూలీలు సైతం పంట చేనులోకి వచ్చేందుకు నిరాకరిస్తున్నారని ఒక వాపోతున్నారు. ఈ విషయమై విద్యుత్ శాఖ అధికారులకు ఎన్నిసార్లు పెట్టుకున్న ఫలితం కనిపించడం లేదని వాపోతున్నారు.

### –మా ప్రాణాలు కాపాడండి సారు

గతంలో ప్రమాదాలు వెలుగులోకి వచ్చిన గ్రామాలు. కొన్యాల గ్రామంలో పశువుల కోసం చేనుకు వెళ్లి ఇద్దరు భార్యాభర్తలు మృతి చెందారు. వర్షాకాలంలో విద్యుత్ ట్రాన్స్ఫారం వద్ద మరమ్మతులు చేస్తూ ఇద్దరు మృతి చెందారు. విద్యుత్ షాక్ తో ఎల్లమ్మ గూడా, గోవిందరాజ్ పల్లి, కాసాల, నస్తీపూర్, హత్నూర పాలు గ్రామాలలో పశువులు, గేదెలు, ఆవులు, ఎద్దులు, మేకలు కరెంటు తీగలకు బలి అయిన రోజులు ఉన్నాయి. అధికారులు ఇలాంటివి దృష్టిలో పెట్టుకొని రైతులకు ఎక్కడ ప్రమాదం ఉందని పరిశీలించి చర్యలు తీసుకోవాలని స్థానికులు, అన్నదాతలు కోరుకుంటున్నారు. వర్షాకాలంలో విద్యుత్ వైర్లతో పైలం అంటూ సమాచారం ఇవ్వాలంటూ లైన్మెన్ ల నెంబర్లు గ్రామపంచాయతీల వద్ద పెట్టిన , వారికి సమస్య వచ్చినప్పుడు పోన్ చేసిన స్పందించరు అని. స్థానికులు వాపోతూ ఇలా నామ్ కే వాస్తే విద్యుత్ సమస్యలతో పైలం అంటూ ప్రచారం చేస్తారు విద్యుత్ అధికారులు.



# ఈ స్పీడ్ బ్రేకర్ మాకొద్దు

**సిద్దిపేట ప్రతినిధి, జూలై 9 (సిరి న్యూస్):** వాహనదారులకు ఇబ్బంది కలిగించే ఈ స్పీడ్ బ్రేకర్ మాకొద్దు అంటూ వాహన దారులు తమ గోడు వెలిబుచ్చుతున్నారు. స్థానిక హౌసింగ్ బోర్డ్ కమాన్ నుంచి ఇన్సాన్పల్లి వెళ్లే దారిలో నిబంధనలకు విరుద్ధంగా స్పీడ్ బ్రేకర్ ఎత్తుగా ఉంది.. వచ్చిపోయే టూ వీలర్ వాహనదారులతోపాటు ఆటో నడిపే వారు సైతం ఇబ్బంది పడుతునపడుతున్నారు. స్పీడ్ బ్రేకర్ పక్క నుంచి వెళ్తూ ఇబ్బంది పడుతున్నారు. చీకట్లో అయితే ఎన్నోసార్లు గమనించకుండా వెళ్తే ప్రమాదాలు జరిగాయని వాహన దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఇప్పటికైనా స్పీడ్ బ్రేకర్ ను సూచించే సంకేతాలు ఏర్పాటు చేయాలని వాహన దారులు కోరుతున్నారు.





# లబ్ధిదారులు త్వరగా ఇల్లు నిర్మించుకోవాలి

- జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్ధిపేట టౌన్, జూలై 9 (సిరి న్యూస్):** అర్హులైన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మించుకొని,సొంతింటి కల నెరవేర్చుకోవాలని జిల్లా కలెక్టర్ హైమావతి కోరారు. పట్టణం లోని 37,20,19,14 వార్డులలో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను.. మార్కింగ్ చేసి బేస్మెంట్ స్థాయిలో ఉన్న పలువురి ఇండ్లను పరిశీలించారు. ఇండ్లు మంజూరై నిర్దేశిత నాలుగు వందల ఫీట్ల కన్నా తక్కువ స్థలం మాత్రమే ఉన్న లబ్ధిదారులు మాక్కూడా ఇల్లు కట్టుకోవడానికి అనుమతి ఇవ్వాలని వారి స్థలాలను చూపించి జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా లబ్ధిదారు తండా ఎల్లుబాయి ఇంటి నిర్మాణానికి జిల్లా కలెక్టర్ స్వయంగా మంత్రోచ్చరణ చేసి, కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. బెస్మెంట్ పూర్తి ఐన తర్వాత రూ.లక్షా, బెస్మెంట్ వరకు పిల్లర్స్ పూర్తి చేసిన తర్వాత రూ. లక్షా, స్లాబ్ పూర్తయిన తర్వాత రూ .రెండు లక్షలు, ఇల్లు మొత్తం అయ్యే వరకు విడతల వారీగా ఐదు లక్షలు అందించడం జరుగుతుందని ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డిఓ సదానందం, మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్, వార్డ్ కౌన్సిలర్ సాకీ బాలలక్ష్మి, రియాజ్,ఎండి షాబుద్దీన్, మున్సిపల్ వార్డు ఆఫీసర్ సుమతి, హౌసింగ్ డిఇ శంకర్, తాసిల్దార్ పాల్గొన్నారు.







# వెలవెలబోతున్న.. చెరువులు, కుంటలు

**నారాయణఖేడ్: జులై 9 (సిరి న్యూస్):** వర్షాకాలం ప్రారంభమై నెల కావస్తున్న సరియైన వర్షాలు లేక చెరువులు, కుంటలు వెలవెలబోతున్నాయి, ఉన్న కాస్త నీరు అడుగంటి పోవడంతో బోర్లు నీరు పోయడంలేదు. కరోనా టైంలో రెండు సంవత్సరలు వర్షాలు సమృద్ధిగా కురిసాయి గత రెండు సంవత్సరాలు ఆడప దడప పడ్డాయి. ఈ సంవత్సరం వర్షాకాలంకు ముందే వర్షాలు పడడంతో ఆదే ఆశతో ఈ ఏడు వర్షాలు భారీగా కురుస్తాయని రైతులు ఆశతో చెరువులు, కుంటలు, బోరు బావుల వద్ద భారీగా వరి నార్లు మల్లు పోసుకున్నారు. ప్రస్తుతం నెల కాలం పోయిన సమృద్ధిగా సరియైన వర్షాలు లేక పోవడంతో వరి నార్లు ముదిరి ఫోనీకి వస్తున్నాయి. బోరు బావులు కూడా గ్యాప్ ఇవ్వడంతో రోజు ఒక గుంట కూడా తడవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతన్నలు..నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలోని నారాయణఖేడ్, కల్హేర్, కంగ్టి, సిర్గాపూర్, నీటిపారుదల శాఖ పరిధిలోని వందకు పైగా చెరువులు కుంటలు ఉన్నాయి. గత రెండు సంవత్సరాలు అడపా దడపా వర్షాలు పడ్డాయని ఈసారి కూడా అలానే కురుస్తాయని ఆశతో రైతులు చెరువులు కుంటలు బోరు బావుల వద్ద వరి. నారుమడులు పోసుకొని నెల రోజులు గడుస్తున్న వర్షాలు సమృద్ధిగా లేకపోవడంతో నారుమడులు ముదిరి పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. నెల కాలం అయిపోయిన వర్షాలు సమృద్ధిగా కురువకపోవడంతో చెరువులు కుంటల పరిస్థితి అధ్వాన్నంగా తయారయింది. ఎండాకాలంలో ఉన్న నీరు ఇంకిపోవడంతో పూర్తిగా ఎండిపోయాయి. చెరువులు కుంటలు మైదానంలా తలపిస్తున్నాయి. ప్రస్తుతం వర్షాకాలం పైనే రైతులు ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటివరకు సరియైన వర్షాలు కురియకపోవడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. అప్పులు చేసి దుక్కులు దున్నుకొని నారుమడ్లు పోసి వర్షాలు సమృద్ధిగా ఎప్పుడు కురుస్తాయని ఆకాశం వైపు ఎదురు చూస్తున్నారు. సమృద్ధిగా వర్షాలు పడితే తప్ప ఈ అప్పుల ఊబి నుంచి బయటపడలేని పరిస్థితి ఉందని రైతులు వాపోతున్నారు. నారాయణఖేడ్ మండలంలోని గంగాపూర్,ర్యకల్, అనంతసాగర్, వెంకటాపూర్, తుర్కాపల్లి,లోని పటేల్ చెరువు, పెద్దమ్మ కుంట, పేరుమల్ల కుంట, తుర్కచెరువు, ఆకుల బసాయికుంట, చాప్టకె, అనంతసాగర్, లింగాపురం, సంజీవపేట్, కల్హేర్ మండలంలోని కాముని చెరువు, పడిగల చెరువు, నాగదర్ పెద్ద చెరువు, మార్డి పెద్ద చెరువు, కృష్ణాపూర్ పెద్ద చెరువు, కద్పల్, మాసన్ పల్లి, దేవునిపల్లి, రాపర్తి, తదితర చెరువుల్లో నీరు లేక వెలవెలబోతున్నాయి. చెరువులు కుంటల కింద 20వేల వరకు ఆయకట్టు ఉంది. చెరువుల కింద రైతులు వరి సాగు పైనే ఆశలు పెట్టుకున్నారు. కొందరు రైతులు నారు వేసి వర్షాల కోసం ఎదురు చూస్తున్నారు. చెరువులు కుంటల్లో నీరు వస్తే నాట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నారు. చెరువులు కుంటల కింద ఆయకట్టు భూములు బీడుగా దర్శనమిస్తున్నాయి. వరునుడు కరుణించి విస్తారంగా వర్షాలు కురిపించాలని రైతులు ఎదురుచూస్తున్నారు.

## ఆరుతడి ఆశాజనకం

ఆరుతడి పంటలు మాత్రం ఆశాజనకంగా ఉన్నాయి. మొక్కజొన్న, జొన్న, పత్తి, పెసర, మినుము, కంది, సోయా పంటలు ఇప్పటివరకు అయితే సమృద్ధిగా ఉన్నాయి. రైతన్నలు మాత్రం వాటిపైనే దృష్టి పెట్టారు

# కేంద్రం మెడలు వంచే వరకు పోరాటం ఆగదు

## –సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 9 (సిరి న్యూస్):** ఖబర్దార్ మోడీ కదిలింది కార్మిక లోకం... కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ కార్మిక వర్గాన్ని బానిసలు చేసేలా అమలు చేయాలని చూస్తున్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయకపోతే కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి తీరుతామని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు హెచ్చరించారు. బుధవారం సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా కార్మిక లోకం పెద్ద ఎత్తున దేశవ్యాప్త సమ్మెలో పాల్గొన్నారు. వందశాతం కార్మిక వర్గం సమ్మెలో పాల్గొనడంతో పారిశ్రామిక ప్రాంతంలో ఉత్పత్తికి బ్రేకులు పడ్డాయి. పెట్టుబడిదారులపై ఒత్తిడి తేవడమే కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వచ్చే విధంగా కార్మిక లోకం కదం తొక్కింది. ఈ రోజు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడించడం జరిగింది. అంతకు ముందు శ్రద్ధ స్కూల్ గ్రౌండ్ నుండి కలెక్టరేట్ వరకు భారీ కార్మిక ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అనంతరం సిఐటియూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కారాములు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్మికులకు అన్యాయం చేస్తూ లేబర్ కోడ్లను అమలు చేయాలని చూస్తున్న మోడి ఖబర్దార్ కార్మిక లోకం దేశ వ్యాప్తంగా కదిలింది.. సంఘటితమై పోరాటాల్లోకి వచ్చింది, కేంద్ర ప్రభుత్వం మెడలు వంచే వరకు కార్మిక వర్గ పోరాటాలు ఆగవని చుక్క రాములు స్పష్టం చేశారు. కార్పోరేట్ శక్తులు, పెట్టుబడిదారులకు ఊడిగం చేసేందుకే ప్రజలు బిజెపికి అధికారం కట్టబెట్టారా అని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గం పొట్టగొట్టే విధంగా కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లు తీసుకురావాలనుకోవడం మోడీ దుర్మార్గమైన చర్య అని ఆయన అభివర్ణించారు. లేబర్ కోడ్లు అమలైతే దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గం కట్టు బానిసలుగా మారాల్సి వస్తుందని స్పష్టం చేశారు. కార్మికులకు యూనియన్ పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కును కాలరయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. కార్మికులు యూనియన్ పెట్టుకోకుండా జీతభత్యాల కోసం, సదుపాయాల కోసం బేరసారాలు ఆడకుండా చేయడం అంటే అది పెట్టుబడుదారుల లాభాలను కాపాడడం తప్ప మరోటి కాదన్నారు. దేశవ్యాప్తంగా కార్మిక లోకం లేబర్ కోడ్ల రద్దు కోసం సమ్మె చేస్తుంటే ఆర్ఎస్ఎస్, బిఎంఎస్ లాంటి సంస్థలు మాత్రం కార్మిక సంఘాలు రాజకీయం చేస్తున్నాయని హెద్దేవ చేయడం సిగ్గుగా ఉందన్నారు. కార్మికులు, ప్రజలకు వ్యతిరేకంగా మోదీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కార్మిక వర్గమంతా లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సమ్మె పోరాటం చేస్తుంటే బిఎంఎస్ మాత్రం పాలక వర్గాలకు తొత్తుగా మారి కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేస్తుందని స్పష్టం చేశారు. కార్మిక లోకంతో పాటు రైతాంగానికి తీరని అన్యాయం చేస్తూ నల్ల చట్టాలు



తెచ్చిన మోడీ మెడలు వంచి పోరాడిన ఫలితంగానే రైతు వ్యతిరేక చట్టాల విషయంలో మోదీ వెనక్కి తగ్గాడని స్పష్టం చేశారు. రాబోయే కాలంలో మరింత సమరశీలంగా పోరాడడం ద్వారా మాత్రమే లేబర్ కోడ్లను రద్దు చేయించుకోగలమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం, నాయకులు బాగా రెడ్డి, యాదగిరి, ఐ ఎన్ టియు సి జిల్లా ఉపాధ్యకులు రాజేందర్ రెడ్డి, సుందరం గుడు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బి ప్రసాద్, నాయకులు నర్సింలు , ఎంఆర్ఎఫ్ కే పి ఎస్ నాయకులు నారాయణ, సీఐటీయూ నాయకులు నాగ భూషణం, ప్రసన్న, సురేష్ రాందాస్ ,కొండల్ రెడ్డి, రమేష్, భీమ్ రెడ్డి, సువర్ణ, రాజు, ప్రకాష్, ప్రవీణ్, యాదయ్య, శోభ, మరియమ్మ పాల్గొన్నారు.

# రామాయంపేటలో సమస్యల తిష్ట


- పేరుకుపోతున్న చెత్తాచెదారం..
- అస్తవ్యస్తంగా మారిన రోడ్ల దుస్థితి..
- చినుకు పడితే చిత్తడిగా మారుతున్న రోడ్లు..
- అధిక పన్నులతో బాధపడుతున్న నిరుపేదలు..




**రామాయంపేట జూలై 9 (సిరి న్యూస్)** రామయంపేట పట్టణం పూర్తిగా సమస్యల మయంగా తయారైంది. పట్టణంలో ప్రధానంగా గతంలో పారిశుధ్య కార్మికులు సమ్మె చేయడంతో ఎక్కడి చెత్త అక్కడే వేరుకుపోయి పట్టణం మొత్తం మురికి మయంగా మారింది. అలాగే కొద్దిపాటి వర్షం పడిన పట్టణంలో ప్రధాన కాలనీ అయిన మెదక్ రోడ్డు మజీద్ నుండి ఇందిరమ్మ కాలనీ వరకు వర్షపు నీరు నిండిపోయి ఇబ్బందికరంగా మారుతుంది. అలాగే రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు అర్ధంతంగా. ఆగిపోవడంతో ప్రజలతోపాటు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా మున్సిపల్ అధికారులు విధించిన పన్నులు పేదవారికి ఒకరకంగా ధనికులకు మరోరకంగా ఉండడం వల్ల నిరుపేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంలో నిరుపేదల పట్ల అధికారులు పక్షపాత వైఖరి ఆవలంబిస్తున్నార నే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

అంతేకాకుండా ప్రభుత్వ కార్యాలయాలు కూడా దాదాపు ఒకటి రెండు మొదలుకొని పూర్తి కార్యాలయాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఈ విషయంలో పట్టించుకునే నాథుడే కరవయ్యారు. ఈ కార్యాలయానికి వెళ్లిన పనులు పూర్తిస్థాయిలో జరగడంలేదని ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంతో పాటు ఇప్పటి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తికాక మధ్యలోనే ఆగిపోవడం పట్ల ప్రజలు పలు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. రామయంపేట ను మొదటి నుండి నిర్లక్ష్యం చేయడం జరుగుతుందని ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలవుతుంది.

### రామయంపేటకు తీరని అన్యాయం.. పట్టణవాసి గడ్డం మహేందర్



రామయంపేట పట్టణానికి ముందు నుండి తీరని అన్యాయం జరుగుతుంది. ఏ ప్రభుత్వం వచ్చిన స్థానిక నాయకుల వైఫల్యంతో అభివృద్ధి జరగడం లేదు. ఒకప్పుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అందించిన ఘనత రామాయంపేటది. కానీ నేడు రామాయంపేట నియోజకవర్గం కోల్పోవడంతో పాటు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటుంది. ఇది పూర్తిగా స్థానిక నాయకుల నిర్లక్ష్యమే కారణం. త్వరలోనే వారికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయం.







# బస్సులు లేక ఆగాచాట్లు

- విద్యార్థుల పాలిట శాపంగా మారిన బస్సుల కొరత
- అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం
- గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తు అంధకారం
- ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యంపై సర్వత్రా నిరసన

**పాపన్నపేట జులై 9 (సిరి న్యూస్):** కొడపాక, శేరిపల్లి, నాగుసానిపల్లి గ్రామాలకు చెందిన వందలాది మంది విద్యార్థులు, ముఖ్యంగా బాలికలు, సరైన బస్సు సౌకర్యం లేక నిత్యం నరకం చూస్తున్నారు. పల్లెల నుంచి మెదక్, పాపన్నపేటలో ఉన్న పాఠశాలలు, కళాశాలలకు చేరుకోవాలంటే కోడపాక నాగుసానిపల్లి మీదగా మెయిన్ రోడ్ అయినా ఏడు పాయల కమన్ వరకు ఎనిమిది కిలోమీటర్ల దూరం. సరైన బస్సులు లేక ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సిన దయనీయ పరిస్థితి నెలకొంది. సమయానికి బడికి వెళ్లలేక, తిరిగి ఇంటికి రాలేక ఈ విద్యార్థులు పడుతున్న అవస్థలు బాగానే ఉన్నాయి.

### అధిక ఛార్జీలు, భద్రతా సమస్యలు విద్యార్థుల భవిష్యత్తుకు ముప్పు!

ప్రైవేటు వాహనాల్లో అధిక ఛార్జీలు చెల్లించడమే కాకుండా, భద్రతాపరమైన సమస్యలను కూడా ఎదుర్కొంటున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది వారి చదువుపై తీవ్ర ప్రభావం చూపుతోంది. తల్లిదండ్రులు సైతం తమ పిల్లల భవిష్యత్తు పట్ల ఆందోళన చెందుతున్నారు. మెదక్ ఆర్టీసీ డిపో అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యమని ..ఈ సమస్యపై మెదక్ ఆర్టీసీ డిపో అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. అధికారులు తమ సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడం లేదని, వారి నిర్లక్ష్యం తమ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తోందని విద్యార్థులు, గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఈ సమస్యకు పరిష్కారం చూపాలని గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే స్పందించి, తగినన్ని బస్సులను ఏర్పాటు చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలు కోరుతున్నారు.

# మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో కలపాలి

### కౌడిపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు కాజీపేట రాకేష్



**కౌడిపల్లి, జులై 09 ( సిరి న్యూస్ )** హైదరాబాద్ కు కూతవేటు దూరంలో ఉన్న మెదక్ జిల్లాను చార్మినార్ జోన్లో కాకుండా ఆమడ దూరంలో ఉన్న రాజాన్నా సిరిసిల్ల జోన్లో కలిపి యావత్ మెదక్ జిల్లా నిరుద్యోగులకు, ఉద్యోగులకు, యువతకు తీవ్ర అన్యాయం జరిగిందని వెంటనే మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో కలపాలని మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు కాజీపేట రాకేష్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రమైన కౌడిపల్లి లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ... 2018 లో వచ్చిన జోనల్ విధానంలో మెదక్ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. హైదరాబాదుకు సుమారు 50 నుండి 80 కిలోమీటర్ల దూరంలో ఉన్న జిల్లాను 200 నుండి 300 కిలోమీటర్ల దూరంలో ఉన్నరాజన్న సిరిసిల్ల జిల్లాలో కలపడం ఎంతవరకు సమంజసంమన్నారు. ఈ జోన్ మార్పు వల్ల జిల్లా వ్యాప్తంగా ఎంతో మంది యువత నేడు నిరుద్యోగులుగా ఉన్నారన్నారు. ముందే వెనుకబడి ఉన్నా మెదక్ జిల్లాను సిరిసిల్ల జోన్ లో చేర్చి మరింత వెనుకబాటుకు గురి చేశారని మండిపడ్డారు. మెదక్ జిల్లా ఆర్థికంగా చుట్టూ ఉన్న జిల్లాల కన్నా ఎంతో వెనుకబడి ఉందని నిజాం కాలం నుండి వ్యవసాయంపై ఆధారపడిన మెతుకు సీమ నేటికీ వ్యవసాయంపైనే ఆధారపడి ఉన్నదని పక్కన జిల్లాల తో పోలిస్తే పారిశ్రామిక రంగంలో కూడా వెనుకబాటుకు గురైంది అన్నారు. గత ఎన్నికల్లో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్సాపూర్ ఎన్నికల బహిరంగ సభలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో కలుపుతానని మాట ఇచ్చిన ప్రభుత్వం వచ్చి 18 నెలలకు పైగా గడిచిన ఇప్పటికీ జోన్ విషయం ఉసెత్తని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పటికే అనేక సందర్భాలలో మెదక్ జిల్లా ను చార్మినార్ జోన్ లో కలపాలని వినతి పత్రాలను అందించడం జరిగిందని , తన స్థాయిని మించి విశ్వ ప్రయత్నాలు జోన్ సాధనకు చేస్తున్నానని అలాగే ఇటీవల హైదరాబాదులో ఎమ్మెల్సీ అంజిరెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందన్నారు. ఇలా తనతో పాటు ఉద్యోగులు నిరుద్యోగులు యువత పోరాటాలు చేస్తేనే సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి యన్ సాయి, బిజెపి పార్టీ మండల నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళాశక్తి సంబరాలు



**సంగారెడ్డి ప్రతినిధి, జులై 9 (సిరి న్యూస్)** : సంగారెడ్డి జిల్లా కళాకారులచే ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమాలు సంగారెడ్డి నియోజకవర్గం సదాశివపేట మండలం చందాపూర్, పెద్దాపూర్ గ్రామాలలో పొదుపు సంఘాల మహిళలకు ఆటపాట మాట ద్వారా అవగాహన కల్పించారు. ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు ప్రత్యేకంగా మహిళల కోసం అందిస్తున్న సంక్షేమ పథకాలు, స్వశక్తితో మహిళల ఎదుగుదలకు అందిస్తున్న ప్రోత్సాహకాన్ని కళాత్మకంగా కళాకారులు కళాప్రదర్శనలు ఇచ్చారు. వడ్డీ లేని రుణాలు అందిస్తూ మహిళలకు వ్యాపారాలు చేసే విధంగా, పెట్టుబడులు పెట్టి ప్రభుత్వంలో భాగస్వామ్యం చేస్తూ మహిళలను ఆర్థికంగా ఎదిగే విధంగా ప్రోత్సహిస్తున్న విధానాన్ని కళాకారులు పాటల ద్వారా వివరించారు. ఆర్టీసీలో బస్సులకు ఓనరులను చేయడం, పెట్రోల్ బంకుల నిర్వహణ, సోలార్ విద్యుత్ కేంద్రాల నిర్వహణ, ప్రభుత్వ కాంట్రాక్టులలో మహిళలకు అవకాశాలు, క్యాంటీన్ల నిర్వహణ ఇలా ప్రభుత్వ పథకాలతో అనేక అవకాశాలు కల్పిస్తూ మహిళలను కోటీశ్వరులను చేయాలని ముఖ్యమంత్రి సంకల్పాన్ని పాటల ద్వారా మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సదాశివపేట ఏపిఎం నర్సింలు, సిసి రవి, గ్రామాలలోని వివో లీడర్లతో పాటు ఆయా గ్రామాల మహిళా సంఘాల సభ్యులు, సాంస్కృతిక సారథి కళాకారుల బృందం టీం లీడర్ ఆయిదాల సునీల్, నీరుడు దుర్గేష్, సంబరబోయిన మల్లేష్, ఏర్పుల వినేష్, పటేల్ సంధ్యా, గౌని శంకర్, భామిని నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# నీటి సమస్య తీర్చాలి

- కమిషనర్‌కు వినతి పత్రం



**సదాశివపేట. జులై 9 (సిరి న్యూస్)** : సదాశివపేట పట్టణంలోని 16వ వార్డు గొల్లకేరి లో దాదాపు రెండు నెలల నుండి నాలుగు బోర్లు పనిచేయడం లేదని గతంలో మునిసిపల్ అధికారులకు వినతి పత్రం అదేవిధంగా 10 రోజుల క్రితం ఏఈ కి నీటి సమస్య ఉందని ఫోటో తీసి మరి చూపించిన అధికారులు పట్టించుకోవడంలేదని కాంగ్రెస్ పార్టీ 16 వార్డ్ ఇంచార్జ్ గుజ్జరి శంకర్ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో బోనాల పండుగ అదేవిధంగా శ్రావణమాసం పండుగలు వస్తున్న సందర్భంగా నల్ల నీళ్లు రాక ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని, వీలైనంత త్వరలో నాలుగు బోర్లు రిపేర్ చేయించి ప్రజల నీటి అవసరాలను తీర్చాలని కోరారు. అదేవిధంగా గొల్లకేరిలో దాదాపు 15 వీధి దీపాలు కూడా వెలగడం లేదని, వెంటనే వీధి దీపాలు వెలిగేలా మరమ్మతులు చేయించాలని కోరారు. ముఖ్యంగా ఎంఆర్ఎఫ్ నర్సింలు, మరియు గుజ్జరి మాణిక్ రావు ఇంటి దగ్గర ఉన్న ప్రభుత్వ బోర్లు నుండి అక్రమంగా రోడ్ కింద నుండి పైపు వేసుకొని తన ఇంట్లో నీటిని వాడుకుంటున్న చింతా గోపాల్ మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు.

# ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



**గుమ్మడిదల, జులై 9 (సిరి న్యూస్)**: తమ ఇంటితోపాటు ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉండేలా చూసుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని గుమ్మడిదల మున్సిపల్ కమిషనర్ దశరథ తెలిపారు. బుధవారం పురపాలక సంఘం గుమ్మడిదలలోని వార్డులలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాల సీజన్ అయినందున గ్రామంలో ఎక్కడ పడితే అక్కడ చెత్తాచెదారం వెయ్యకుండా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత అనుకొని ఉదయం వచ్చే చెత్త బండిలోనే వేయాలని గ్రామస్తులకు సూచించారు. చెత్తాచెదారం వేయడం మూలాన దోమలు వ్యాపించి వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత తమదేనని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మూత్రశాలలతో పాటు మరుగుదొడ్ల సమస్య ఇబ్బందిగా ఉందని తమ దృష్టికి వచ్చిందని పరిష్కార మార్గం చూపుతామని తెలిపారు. ఎస్సీ బాలుర వసతి గృహంలో విద్యార్థులు ఉంటున్న ప్రాంతంలో పూర్తిగా చెత్తాచెదారం ఉండడంతో తమ సిబ్బందితో తొలగిస్తామని విద్యార్థులకు తెలిపారు. ప్రతి ఒక్కరూ చక్కగా చదువుకొని విద్యావంతులు కావాలని విద్యార్థులకు సూచించారు. కానుకుంట రోడ్డు పూర్తిగా గుంతల మయం అయినందున ప్రస్తుతానికి మట్టితో నింపినట్లు తెలిపారు. ఆషాఢ మాసంలో జరిగే బోనాల పండుగకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామానికి సరఫరా అయ్యే మంచినీటి బోర్లను పరిశీలించి మున్సిపల్ సిబ్బందికి తగిన సూచనలు సలహాలు అందించారు. ఆయన వెంట ఈవో ప్రభాకర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- రూ. కోటి 26 లక్షల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్‌చెరువు, జులై 9 (సిరి న్యూస్)** : పటాన్ చెరువు నియోజకవర్గం లోని భారతి నగర్ డివిజన్ పరిధిలో వివిధ కాలనీ లలో ఒక కోటి 26 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, ప్రహరీ గోడ, వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు పటాన్ చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతి నగర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో శరవేగంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, సీనియర్ నాయకులు పరమేష్, ఐలేష్, పృథ్వీరాజ్, ఆయా కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం



**నారాయణఖేడ్ జులై 9 (సిరి న్యూస్)** : నారాయణఖేడ్ పట్టణంలో బుధవారం ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పట్టణంలో తహసిల్ మైదానంలో నుంచి రాజీవ్ గాంధీ చౌరస్తా వరకు ర్యాలీ మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పత్తిరి రామకృష్ణ, మాట్లాడుతూ ఏబీవీపీ విద్యార్థి సంఘం ఎన్నో సమస్యల పరిష్కారానికి కృషి చేసిందని తెలిపారు. విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

**పటాన్‌చెరు, జులై 9 (సిరి న్యూస్)** : కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా తెచ్చిన 4 లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని కామ్రేడ్ రాజయ్య అన్నారు. బుధవారం పటాన్ చెరులో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఆయన పాల్గొన్నారు. పట్టణంలో కార్మికులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్ స్టాండ్ ముందు ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. కనీస వేతనం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు, నరసింహారెడ్డి, వివిధ కార్మిక సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.





# రైతులకు మెరుగైన నష్టపరిహారం అందిస్తాం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరువు జూలై 9 (సిరి న్యూస్)** : గుమ్మడిదల పరిధిలోని సర్వే నంబర్ 109లో పరిశ్రమల ఏర్పాటు కోసం ప్రభుత్వం చేపడుతున్న భూసేకరణ అంశంలో నష్టపోతున్న ప్రతి రైతుకి మెరుగైన నష్టపరిహారం అందించేందుకు కృషి చేస్తామని పటాన్ చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి రైతులకు హామీ ఇచ్చారు. బుధవారం సాయంత్రం భూములు కోల్పోతున్న గుమ్మడిదల రైతులు పటాన్ చెరువు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని కలిసి తమకు న్యాయం చేయాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ.. టీజీఐఐసి ఆధ్వర్యంలో చేపట్టబోయే పరిశ్రమల పార్కు కోసం చేపడుతున్న భూ సేకరణ అంశంలో న్యాయమైన నష్టపరిహారం అందించేలా ప్రభుత్వంతో చర్చించనున్నట్లు తెలిపారు. భూసేకరణ అంశంపై రైతులు వెలిబుచ్చిన సందేహాలపై... అప్పటికప్పుడు జిల్లా అదనపు కలెక్టర్ మాధురితో ఎమ్మెల్యే జీఎంఆర్ ఫోన్ లో మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యేకు సమాచారం అందించకుండా నష్టపరిహారం అంశంలో తుది నిర్ణయం తీసుకోవద్దని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ఈ అంశాన్ని తీసుకుని వెళ్లి.. రైతులకు మెరుగైన నష్టపరిహారం అందించేందుకు కృషి చేయనున్నట్లు ఆమెకు తెలిపారు. అప్పటి వరకు రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని, బలవంతంగా సంతకాలు తీసుకోవద్దని సూచించారు. రైతులు సైతం భయాందోళనలకు.. అపోహలకు గురికావద్దని కోరారు. రైతులకు సంపూర్ణ న్యాయం జరిగే వరకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. గుమ్మడిదల మాజీ జెడ్పీటిసి కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు గోవర్దన్ రెడ్డి, మద్దుల బాల్ రెడ్డి, వెంకటేష్, దేవేందర్ రెడ్డి, సత్యనారాయణ, అంజి యాదవ్, సూర్యనారాయణ, పాల్గొన్నారు.

# నల్ల చట్టాలను రద్దు చేయాలి



**నారాయణఖేడ్ జులై 9 (సిరి న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా రూపొందించిన నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సాయిలు డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలో బుధవారం సార్వత్రిక సమ్మెలో భాగంగా ర్యాలీ నిర్వహించి రాజీవ్ చౌరస్త లో ధర్నా, రాస్తారోకో కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు వ్యతిరేకంగా ఏర్పాటు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పనిగంటలు ఎనిమిది గంటల నుండి 10 గంటల వరకు పెంచడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు, ఏఐటియుసి నాయకులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ రద్దు చేయాలి


- కనీస వేతనం 26వేలు ఇవ్వాలి
- ఉద్యోగ భద్రత కల్పించాలి



**హత్నూర,జులై 09 (సిరి న్యూస్):** కార్మిక సంఘాల దేశావ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో హత్నూర మండలం దౌల్తాబాద్ లోని రాజీవ్ గాంధీ చౌరస్తా నుండి అంబెడ్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. బుధవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి రాస్తారోకో నిర్వహించారు.సీఐటీయూ జిల్లా నాయకురాలు పి.మంగ అధ్యక్షత వహించారు. జిల్లా నాయకుడు పి అశోక్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతు కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను కేంద్ర బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్ లో ఎలాంటి చర్చ లేకుండా ప్రతి పక్షాలతో, కార్మిక సంఘాలతో చర్చించకుండా ప్రజలు కరోనా మహమ్మారితో పోరాడుతుంటే గుట్టు చప్పుడు కాకుండా 4లేబర్ కోడ్ లను తెచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తూ ,కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ లకు అనుకూలంగా కార్మికుల హక్కులను కాలరాసేందుకే కోడ్ లను తీసుకొచిందని విమర్శించాడు. కార్మికుల పట్ల చిత్త శుద్ధి ఉంటే కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఈఎస్ఐ, పి ఎఫ్ కల్పిచాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని పరిశ్రమ లల్లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలనీ, అంగన్వాడీవర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,అర్హులైన వారికి ప్రమోషన్ ఇవ్వాలని ఆశా వర్కర్లను 3వ తరగతి ఉద్యోగులు గా గుర్తించాలని, గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని అర్హులైన వారికీ గ్రామ పంచాయితీ కార్యదర్శులు గా నియమించాలని వెంటనే కేంద్ర ప్రభుత్వం 4లేబర్ కోడ్ లను రద్దు చేసి, 29కార్మిక చట్టాలను అమలు చేయాలనీ అన్నారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కార్మికులకు వ్యతిరేకంగా 8గంటల పనిదినాన్ని 10గంటలకు పెంచుతూ తీసుకువచ్చన జి ఓ 282ను వెంటనే రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ రాష్ట్ర కోశాధికారి మంగ, సీఐటీయూ మండల నాయకులు కె. శేఖర్ ఆశా వర్కర్స్ యూనియన్ మండల నాయకురాలు ప్రశాంతి, లోటస్ పరిశ్రమ కార్యదర్శి వీరేషం, సుగుణ పరిశ్రమ యూనియన్ న షబ్బీర్ ,గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ నాయకుడు పోచయ్య ,బిక్షపతి సాయిలు ,ఆర్ సునీతా జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేసిన నిర్మల జగ్గారెడ్డి

**సదాశివపేట. జూలై 9 (సిరి న్యూస్) :** సదాశివపేట మున్సిపాలిటీ పట్టణంలోని 52 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను అధికారికంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్నికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని అన్నారు. రాష్ట్రంలోని మహిళలందరినీ కోటీశ్వరులుగా మార్చడమే రేవంత్ రెడ్డి లక్ష్యమని పేర్కొన్నారు. పేదవారి సొంత ఇంటి కలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారి సంక్షేమం కోసం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ రాంరెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్ డివిజినల్ ఇంజినీర్ మాధవ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జె.ఉమా,అధికార పార్టీ పట్టణ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్లు పిల్లోడు విశ్వనాథం, నాగరాజు గౌడ్, లక్ష్మీ ప్రసన్న శంకర్ గౌడ్, గుండు రవి, అరుణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు చిరు, పట్నం సుభాష్, మరియు అసిస్టెంట్ ఇంజినీర్, టౌన్ ప్లానింగ్ అధికారి, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.




## ఎంపీ రఘునందన్ రావును
# పరామర్శించిన రాజు

**అమీన్ పూర్ జులై 9 (సిరి న్యూస్):** అమీన్ పూర్ మండల బిజెపి అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ వెళ్ళి ఇటీవల కాలుకు శస్త్ర చికిత్స చేయించుకొని ఇంట్లో సేద తీరుతున్న మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ను మర్యాదపూర్వకంగ కలిశారు, రఘునందన్ రావు ఆరోగ్య పరి స్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన కోలుకొని ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగ పాల్గొనాలని కోరారు, అదే సమయంలో పటాన్ చెరు నియోజకవర్గంలో నెలకొన్న కీలక సమస్యలు, అభివృద్ధి లోపా లు అంశాలపై రఘునందన్ రావు తో విస్తృతంగా చర్చించారు. స్థానిక సమస్యలను, పరిష్కరించేందుకు పార్లమెంట్ స్థాయిలో కృషి చేయాలని ఈర్ల రాజు ఎంపీ ని విజ్ఞప్తి చేశారు.



# బోనాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**గుమ్మడిదల, జులై 9 (సిరి న్యూస్) :** ప్రశాంత వాతావరణంలో బోనాల పండుగలను జరుపుకోవాలని గుమ్మడిదల దేవాలయ కమిటీ అధ్యక్షులు మద్దుల బాల్ రెడ్డి గ్రామ ప్రజలను కోరారు. ఆషాడ మాసం సందర్భంగా గ్రామంలో నిర్వహించే గ్రామ దేవతల పండుగలను నిర్వహించేందుకు బుధవారం గ్రామస్తులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13న పోచమ్మ తల్లి బోనాలు, 15న ఎల్లమ్మ తల్లికి బోనాలు ఉంటాయని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు సామరస్యంతో ప్రశాంత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలని ఆయన కోరారు.

# నిమ్జ్ భూ సేకరణలో రైతులకు న్యాయం చేయాలి

- వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు బి. రాంచందర్



**ఝరాసంగం, జులై 9 (సిరి న్యూస్) :** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం సంగారెడ్డి జిల్లా, ఎల్గోయి గ్రామంలో రైతులు, వ్యవసాయ కూలీలతో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించి, గ్రామ పంచాయతీ ముందు బైఠాయించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు బి. రాంచందర్ మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మిక వ్యతిరేక వైఖరిని చాటిందని ఆరోపించారు. వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, సంవత్సరానికి 2 లక్షల కోట్లు కేటాయిస్తే ప్రతి కూలీకి రోజుకు 600 రూపాయలు, సంవత్సరంలో 200 పని దినాలు అందించవచ్చని డిమాండ్ చేశారు. పేదలకు ఆర్థిక సహాయం చేయడంలో విఫలమైన ప్రధాని నరేంద్ర మోడీ ధనవంతులైన అదానీ, అంబానీలకు లక్షల కోట్లు మాఫీ చేస్తున్నారని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కోరారు. నిమ్జ్ కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల నుండి బలవంతంగా భూములు స్వాధీనం చేసుకుంటే, దానికి వ్యతిరేకంగా పోరాటాలు, కోర్టు కేసుల ద్వారా రైతులకు కొంత న్యాయం జరిగిందని రాంచందర్ తెలిపారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం 2013 భూసేకరణ చట్టాన్ని సక్రమంగా అమలు చేయడం లేదని, నిమ్జ్ కోసం భూములు ఇచ్చిన రైతులకు, కూలీలకు పునరావాసం కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. రైతులు, కూలీల పక్షాన పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని, ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు తుల్జారామ్, కే. లక్ష్మణ్, పవన్, శంకర్, బలప్ప, సంజీవ్, తులజమ్మ, నర్సిములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బోనాల జాతరకు రావాలని నీలంకు ఆహ్వానం



**సంగారెడ్డి ప్రతినిధి, జులై 9 (సిరి న్యూస్) :** పటాన్చెరు మండలం, చిట్కూల్ గ్రామంలో ని తన నివాసంలో నీలం మధు ముదిరాజ్ ను శ్రీ మహంకాళి ఆలయ కమిటీ, చాపలకేరి, సదా శివపేట వారు కలిసి శ్రీమహంకాళి బోనాల జాతర కరపత్రాన్ని అందించి వారిని ఆహ్వానించడం జరిగింది. ఇట్టి సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ జులై 13 ఆదివారము రోజున మహంకాళి బోనాల జాతర మహోత్సవానికి ముఖ్య అతిథిగా నీలం మధు ముదిరాజ్ మెదక్ ఎంపీ కంటెస్టెడ్ క్యాండిడేట్ని ఆహ్వానించడం జరిగిందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నల్ల సుధాకర్, ఉపాధ్యక్షులు చాపల హన్మంతు, సెక్రటరీ నల్ల శంకర్, కార్యవర్గ సభ్యులు జనార్ధన్, ఆర్. కే ప్రవీణ్, మహేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

# తార కళాశాల మైదానంలో ఉచిత వైద్య శిబిరం

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 9 (సిరి న్యూస్) :** సంగారెడ్డిలోని తార డిగ్రీ కళాశాల మైదానంలో బుధవారం ఉదయం ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. మణి న్యూరో డయాబెటిక్ ఆసుపత్రి ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో వందమందికి పైగా మార్నింగ్ వాకింగ్ కి వచ్చిన ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ రాము మాట్లాడుతూ, మార్నింగ్ వాక్ కి వచ్చే పెద్దల ఆరోగ్యాన్ని కాపాడాలన్నదే మా లక్ష్యం. అందుకే ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాం అని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరాలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు.




గురువారం కలెక్టరేట్ పక్కన ఉన్న పార్కు మైదానంలో, శుక్రవారం అంబేద్కర్ స్టేడియంలో ఉచిత టెస్టులు నిర్వహించనున్నట్టు చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తమ ఆరోగ్యాన్ని పర్యవేక్షించుకోవాలని రాము విజ్ఞప్తి చేశారు.

# జహీరాబాద్‌లో భారీ ర్యాలీ



**జహీరాబాద్ జులై 9 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జహీరాబాద్ బుధవారం సీఐటీయు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనంగా 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు . రాజ్యాంగం లోని రిజర్వేషన్లు మార్చేందుకు జరుగుతున్న కుట్రలను ఖండించారు. ర్యాలీలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాలు కల్పించాలి

- మున్సిపల్ కమిషనర్‌కు వినతి

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 9 (సిరి న్యూస్):** సంగారెడ్డి పట్టణంలోని వైకుంఠపురం దగ్గర లో గల స్మశాన వాటిక వద్ద చెత్త చెదారం వేయడం వల్ల దుర్గంధం వాసన వెదజల్లుతుంది. స్మశాన వాటికలో నీటి వసతి లేక ఇబ్బందులకు గురవుతున్నారు వెంటనే మరమ్మత్తులు చేసి ఉపయోగమునకు తీసుకురావాలని. పిచ్చి మొక్కలను తొలగించి మరియు స్మశాన వాటిక లోని స్నానాల గదులను ఉపయోగంలో వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు దోమల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు మందుల నాగరాజ్, కసిని వాసు, నైకోటి రమేష్, శివంగుల నాగరాజ్, ప్రవీణ్ పాల్గొన్నారు.



# వీరభద్ర స్వామి ఆలయ హుండీ లెక్కింపు

**గుమ్మడిదల జులై 9 (సిరి న్యూస్) :** గుమ్మడిదల పురపాలక సంఘంలోని బొంతపల్లి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ హుండీ లెక్కింపు మంగళవారం నిర్వహించారు. ఆలయ డివిజనల్ ఇన్స్పెక్టర్ రంగారావు కార్యనిర్వాహణాధికారి శశిధర్ గుప్తా ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో ఉండి లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. 113 రోజుల నుండి ఆదాయం 18,92 153 రూపాయలు వచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా అన్నదాన ఉండి ఆదాయం 91.501 వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు అశోక్ గౌడ్, భాస్కర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, యాదగిరి గౌడ్, వీరస్వామి, కృష్ణ, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ నాగేందర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీ నారాయణ, వేణు, ఆలయ సిబ్బంది సోమయ్య, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థుల నుంచి పాఠశాలలకు విజ్ఞాన పయనం

- రోబోటిక్స్ ఇన్ అకాడమిక్స్ అంశంపై శిక్షణ
- డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హుస్సేన్

**మెదక్ టౌన్ జులై 9 (సిరి న్యూస్):** మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రోబోటిక్స్ ఇన్ అకాడమిక్స్ అనే అంశంపై బుధవారం ఒక రోజు శిక్షణా కార్యశాల నిర్వహించడం జరిగింది. డిగ్రీ విద్యార్థులకు రోబోటిక్స్ పై ప్రాథమిక అవగాహన మరియు నైపుణ్యాన్ని అందించేందుకు ఈ కార్యక్రమం ఇంతగానో ఉపయోగపడుతుంది. ఈ వర్క్‌షాప్‌ను హైదరాబాదులోని ప్రముఖ ఎన్జీవో "సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్సీ" సహకారంతో నిర్వహించారు. 60 మంది డిగ్రీ విద్యార్థులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. శిక్షణలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జూలై 10 మరియు 11 తేదీల్లో, మెదక్ జిల్లాలో ఎంపికైన 10 ప్రభుత్వ పాఠశాలల 8వ 9వ తరగతి విద్యార్థులకు రోబోటిక్స్ శిక్షణ ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. ఇది ఒక వినూత్నమైన కార్యశాల అని, ఇందులో విద్యార్థులు కేవలం శిక్షణ పొందడమే కాకుండా, తాము నేర్చుకున్న విజ్ఞానాన్ని పాఠశాల విద్యార్థులతో పంచుకోవడం ద్వారా విజ్ఞాన పయనాన్ని పాఠశాలల వరకు తీసుకెళ్తున్నారు" అని పేర్కొన్నారు. ఇలాంటి క్రియాశీలక శిక్షణ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు నిర్వహిస్తున్న భౌతికశాస్త్ర విభాగానికి అభినందనలు తెలిపారు. విద్యార్థులకు బోధన అవకాశం కల్పించిన జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ డి. రాధా కిషన్ కి మరియు శిక్షణా భాగస్వామ్యాన్ని అందించిన సోహం అకాడమీకి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కన్వీనర్ తిరుమలరెడ్డి మాట్లాడుతూ.. రోబోటిక్స్ అనేది సమకాలీన విద్యా రంగంలో ఒక ప్రముఖ శాస్త్రాంశంగా మారుతోందనీ, రోబోటిక్స్ ఇప్పటికే వైద్య, శాస్త్ర సాంకేతిక, రక్షణ, పారిశ్రామిక వంటి అనేక రంగాలలో విస్తరించి ఉన్నది. విద్యార్థుల్లో సృజనాత్మకత, విశ్లేషణ, వినూత్న ఆలోచనలను పెంపొందించడంలో కీలకంగా మారుతుంది" అని వివరించారు. సోహం అకాడమీ తరపున మాస్టర్ ట్రైనర్ శ్రీ జే. సంతోష్ నేతృత్వంలోని బృందంలోని అజయ్, జశ్వంత్, కళ్యాణి విద్యార్థులకు రోబోటిక్స్ శిక్షణను విజయవంతంగా అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడెమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ బి. శరత్ రెడ్డి, గణితశాస్త్ర విభాగాధిపతి శ్రీ వెంకటేశ్వర్లు, భౌతికశాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ సుధారాణి, ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# కార్మికుల పనిగంటలు తగ్గించాలి

- 282 జీవో రద్దు చేయాలి
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు

**నర్సాపూర్, జూలై 9 (సిరి న్యూస్) :** కేంద్రంలో 44 రకాల కార్మిక చట్టాలు అమలు చేయాలని మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ల రద్దు చేయాలని దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగ సీఐటీయూ, బహుజన సమాజ్ వాది పార్టీ ఆధ్వర్యంలో నర్సాపూర్ పట్టణంలో బుధవారం ర్యాలీ,మానవహారం నిర్వహించారు.. జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు మాట్లాడుతూ, స్వాతంత్రం పూర్వమే కార్మికుల హక్కుల కోసం సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం బడా కార్పొరేట్, పెట్టుబడి దారులకు అనుకూలంగా పెట్టడం కార్మికులకు తీవ్ర నష్టం చేస్తుందని మండిపడారు. ఒకవైపు పెరుగుతున్న ధరలు, మరొక వైపు కార్మిక వ్యతిరేక ప్రభుత్వ విధానాలతో కార్మికులు సత్తమతం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బేషరతుగా మోడీ ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్ లు రద్దు చేసి కార్మిక చట్టాలను అమలు చేయాలనీ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోను, మోడీ ప్రభుత్వానికి తొత్తుగా పనిగంటలు పెంచుతు జీవో నంబర్ 282 తీసుకురావడం దూర్మార్గమని మండిపడారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26000 రూపాయలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత, ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున్న ఆందోళన పోరాటాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమం లో బహుజన బహుజన సమాజ్ వాది పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జనార్దన్ గౌడ్ ఏఐటీయూసీ నాయకులు నందం, సీఐటీయూ నాయాకులు అన్నపూర్ణ, షకూర్, లింగం, రాములు, లక్ష్మీనారాయణ, నర్సింలు, చంద్రయ్య, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ



**సదాశివపేట, జూలై 9 (సిరి న్యూస్) :** సదాశివపేట పట్టణంలోని టీజీఐఐసీ నిర్మల జగ్గారెడ్డి పట్టణంలోని 11, 19, 22 వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి నూతన గృహ నిర్మాణ పనులను అధికారికంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పేదవారు సొంత ఇల్లును కలిగి ఉండాలనే ఉద్దేశంతోనే తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో సి డి సి చైర్మన్ గడీల రాంరెడ్డి, పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం, గుండు రవి, నాగరాజు గౌడ్, లక్ష్మీ ప్రసన్న శంకర్ గౌడ్, నాయకులు పట్నం సుభాష్, చిరు, కోడూరు శరత్, రాఘవేందర్, తుకారాం తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి



**అమీన్ పూర్ జులై 9 ( సిరి న్యూస్):** అమీన్ పూర్ మునిసిపల్ పరిధిలోని వాణి నగర్ కాలనీ రోడ్ నెంబర్ 18 లో అక్రమంగా నడుపుతున్న వాటర్ ప్లాంట్ లో రాత్రి పూట పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంతో స్థావరంపై పోలీసులు దాడి నిర్వహించారు, పేకాట ఆడుతున్న ఐదు మంది నిందితులు, సుధీర్ రెడ్డి, ముద్దంగుల వెంకటేష్, ఎడమ దిలీప్ రెడ్డి, విజయ్ కృష్ణ, అనిల్ కుమార్ లను అరెస్టు చేసి వారి వద్ద నుండి ఒక షిఫ్ట్ డిజైర్ కారు, ఒక పల్సర్ ద్విచక్ర వాహనం, ఏడు చరవాణిలు, 23130 రూపాయల నగదు, స్వాధీన పరుచుకొని నిందితులపై కేసు నమోదు చేసిన అమీన్పూర్ పోలీసులు.

# ఎంపీకి బీజేపీ నేతల పరామర్శ

**చిలిపిచెడ్, జూలై 9 (సిరి న్యూస్) :** సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో కాలికి శాస్త చికిత్స చేయించుకొని నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు మండల బీజేపీ నాయకులు మాజీ అధ్యక్షుడు ఏనగండ్ల దశరథ్ ప్రధాన కార్యదర్శి దొడ్ల నారాయణ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు రాజగౌడ్ ముకుంద సంతోష్ కుమార్, బి జె వై ఎం మండల మాజీ అధ్యక్షుడు సత్యం, సీనియర్ కార్యకర్త ప్రశాంత్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు .





# మైదాకు మెరిసే మహిళలు మురిసే

• ఘనంగా మండల కేంద్రంలో ఆషాడ మాస సంబరాలు

**టేక్మాల్ జులై 09 (సీరి న్యూస్) :** టేక్మాల్: ఆషాఢ మాసం వస్తే చాలు.. మహిళలకు ముందుగా గుర్తుకొచ్చేది గోరింటాకు. గౌరీ దేవి ప్రతిరూపంగా భావించే మైదాకు ఈ ఆషాడ మాసంలో ఒక్కసారైనా చేతులను అలంకరించుకోవడం సాంస్కృతి సాంప్రదాయ సహజంగా పెరిగే మైదాకు చెట్ల ఆకులను తీసుకవచ్చి, రోట్లో వేసి మెత్తగా నూరి ఆ మిశ్రమంతో మహిళలందరూ ఒకరికొకరు. చేతులను అలంకరించుకోవడం శాస్త్రీయంగా వస్తున్న అనవాయితీ. దీనిలో భాగంగా బుధవారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో ఆషాడ మాస సందర్భంగా మహిళలందరూ ఒక వద్దకు చేరుకొని ఆషాఢ మాసం వేడుకలను ఆటపాటలతో ఆనందంగా జరుపుకుంటున్నారు. ముందుగా వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని భక్తి శ్రద్ధలతో పూజించి గోరింటాకు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మహిళలకు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. మహిళలందరూ కలిసి చేతులకు గోరింటాకు పెట్టుకొని ఆట పాటలతో ఆకట్టుకున్నారు. వారు మాట్లాడు తూ మహిళలు ఆషాఢమాసంలో మైదా కును చేతికి పెట్టుకుంటే మంచి ఆరోగ్యం, సౌభాగ్యం వస్తుందని ఆ భగవంతుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. టేక్మాల్ మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ సుప్రజ భాస్కర్, టేక్మాల్ మాజీ ఎంపీపీ చింత స్వప్న, భక్తుల వరలక్ష్మి, కమ్మరి కల్పన, పార్వతి ఉమా వినోద అంజలి మానస నాగారంజిత, స్వరూపరాణి, సంగీత, స్వరస్వతి మహిళలు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి రోగులను కాపాడండి

• ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హుస్సేన్

**మెదక్ టౌన్ జులై 9 (సిరి న్యూస్) :** మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఎన్సిసి, ఎన్ఎస్ఎస్, బాటని మరియు జువాలజీ విభాగాలు మరియు మెదక్ రెడ్ క్రాస్ సంస్థ , మెదక్ బ్లడ్ బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్టు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్న రోగులను కాపాడినట్టు అవుతుందని ప్రతి ఒక్కరూ విధిగా రక్తదానం చేయాలని ప్రోత్సహించారు. ఉదయం 11 గంటలకు కళాశాలలో రక్తదాన శిబిరాన్ని ప్రిన్సిపల్ ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపల్ రక్తదానం చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఎన్సిసి విద్యార్థులు 30 మంది రక్తదానం చేసి తమ సామాజిక సేవనిరతిని చాటుకున్నారు. ఈ శిబిరాన్ని మెదక్ రెడ్ క్రాస్ సంస్థ మరియు మెదక్ బ్లడ్ బ్యాంక్ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని దామోదర్ రావు, సతీష్ రావు, రాజశేఖర్ రెడ్డి, సుభాష్ చంద్రబోస్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తిరుమలరెడ్డి, శరత్ రెడ్డి, నాగేందర్రావు, వెంకటేశ్వర్లు,రమణ కుమార్, వేణుగోపాల్ రావు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.






# కార్పొరేట్ శక్తులను కట్టబెట్టిందుకే లేబర్ కోడ్స్

• కార్మికవ్యతిరేక 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని,
• శివ్వంపేట లో ర్యాలీ, రాస్తారోకో

**శివంపేట్ జులై 9 ( సిరి న్యూస్) :** శివ్వంపేట లోని రామాలయం గుడి నుంచి తూప్రాన్ నర్సపూర్ ప్రధాన రహదారి పై వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కుమార్ మాట్లాడుతూ మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారం లోకి వచ్చిన తర్వాత బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను మరియు కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను మరింత దూకుడు అమలు చేస్తుందని అన్నారు. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాలు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ లను ముందుకు తీసుకొచ్చిందని అన్నారు. 2025-2026 బడ్జెట్లో తమ కార్పొరేట్ అనుకూల విధానాలకు అనుకూలంగా కేటాయింపులు చేసిందన్నారు. సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టింది అన్నారు. ఉపాధి నిరుద్యోగం అధిక ధరలు ఆకలి అసమనతలు ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోకపోగా ఈ సమస్యలను మరింత తీవ్ర రూపంలో దాల్చే ఆర్థిక విధానాలకు విచక్షణారహితంగా అమలు చేస్తుందని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి కొట్టేందుకు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్ లు, అసోసియేషన్లు 2025 జులై 9న దేశభ్ర సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించయని అన్నారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం 4 లేబర్ కోడ్ లను అమల్లోకి తెస్తున్నారనీ అన్నారు. 12 గంటల పనిని చట్టబద్ధం చేస్తున్నారని అన్నారు. సామాజిక భద్రత పథకాలను నిధులు తగ్గిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్,వెంకటేష్, బిక్షపతి, రేణుక,విజయలక్ష్మి, గోపమ్మ,స్వామి,బాలకృష్ణ వసంత,మాధవి, అంగన్వాడీ టీచర్లు, జిపి కార్మికులు పలు రంగాల కార్మికులు పరిశ్రమల కార్మికుల తదితరులు పాల్గొన్నారు.

# 4 లేబర్ కోడ్స్ ని రద్దు చేయాలి

• అంగన్వాడీ ఆశాల భారీ ర్యాలీ, నిరసన

**కౌడిపల్లి జూలై 9 (సిరి న్యూస్):** పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోడ్స్ ని రద్దు చేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని జిల్లా సిఐటియు నాయకులు సత్యం , డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన కౌడిపల్లి లో బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా అనుబంధ సంఘాలు అంగన్వాడి, ఆశ వర్కర్లు భారీ ర్యాలీ నిర్వహించి జాతీయ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రోడ్డుపై నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు సత్యం, మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతీఘటించాలని పెట్టు బడి దారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చేందుకు తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని అన్నారు. అలాగే పది గంటల పని, 282 జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం 26,000 చెల్లించాలని ,29 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలన్నారు. అదేవిధంగా కార్మికులకు ఈఎస్ఐ ,పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని ఫిక్స్డ్ వేతనం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ప్రయోజనాల కోసం ఈఎస్ఐను బలహీన పరుస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు దాసు. అంగన్వాడి రైలాపూర్ సెక్టర్ లీడర్ విజయ లక్ష్మి, కౌడిపల్లి సెక్టార్ లీడర్ సుమిత్ర మండల పరిధి అంగన్వాడి టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం



**పెద్దశంకరంపేట జూలై 9 (సిరి న్యూస్) :** పెద్ద శంకరంపేట్.. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ( ఏబీవీపీ) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం పెద్ద శంకరంపేట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏబీవీపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పేట మండల ఏబీవీపీ కన్వీనర్ దినేష్ పాటిల్ ఏబీవీపీ జెండాను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు.ఏబీవీపీ నిరంతరం విద్యార్థుల సమస్యల కోసం. జాతీయ వాద సిద్ధాంతాల కోసం పనిచేస్తుందన్నారు.. విద్యార్థులు దేశభక్తి క్రమశిక్షణ పెంపొందించడమే దేంగా ఏబీవీపీ పని చేస్తుందన్నారు. 1949 సంవత్సరంలో జూలై 9వ తేదీన ఢిల్లీలో ఏబీవీపీ విద్యార్థి సంస్థను ప్రారంభించడం జరిగింది వివరించారు.. విద్యా సమస్యలపై నే కాకుండా.. దేశంలోని పలు సమస్యలపై. దేశం కోసం ధర్మం కోసం నిరంతరం ఏబీవీపీ కృషి చేస్తుందని వివరించారు.. విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని భవిష్యత్తులో ఆ లక్ష్యాన్ని సాధించడం కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల లెక్చరర్లు అనంత రాజ్ శర్మ..రాజు మల్లేశం.. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సత్య కుమార్.. కాశీరాం.భాస్కర్. బీరప్ప. మండల బిజెపి అధ్యక్షులు శ్రావణ్ కుమార్ ఆర్ఎస్ఎస్ బాధ్యులు రవివర్మ సీతారామారావు దేశ్పాండే వీరప్ప సత్యకుమార్ సతీష్ గౌడ్. ఆయా పాఠశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# లేబర్ కోడ్స్ లను రద్దుచేయాలి

- సీఐటీయూ జిల్లా నాయకులు బాలమణి

**చేగుంట జూలై 9 (సిరి న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను, వెంటనే రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం రోజుకు 10 గంటల పని చేయాలని తీసుకు వచ్చిన జీవో 282ను వెంటనే ఉపసంహరించుకోవాలని, దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా చేగుంట మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి ఎంపీవో ప్రశాంత్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సిఐటియు జిల్లా నాయకురాలు బాలమణి, మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ లను తీసుకువచ్చి, కార్మిక చట్టాలకు, రక్షణ లేకుండా చేసిందని .కార్మికులు పెట్టుబడిదారులకు, దాసోహంగా, ఉండే విధంగా ఈ చట్టాలలో మార్పు చేస్తూ కనీస వేతనాలు అడగకుండా,. కార్మికులకు,పని భద్రత లేకుండా,యజమానులను ప్రశ్నించడం కోసం యూనియన్లు,పెట్టుకునే హక్కు లేకుండా చేసిందని ఆమె విమర్శించారు, రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన 282 జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని కార్మిక చట్టాలకు రక్షణ కల్పించాలని, ఎనిమిది గంటల పని దినం యధాతధంగా కొనసాగించాలని,ఆమె డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో మండల వివిధ సంఘాల నాయకులు. తదితరులు పాల్గొన్నారు



# నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు వరం



**అల్లాదుర్గం. జులై 9 (సిరి న్యూస్) :** ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు వరం లాంటిదని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బలరాం అన్నారు. బుధవారం అల్లాదుర్గంలో ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఎన్నికలు ఇచ్చిన వాగ్దానంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకంతో ఆర్థిక సాయం అందజేస్తుందని, ఎంతోమంది గూడు లేని పేద వారికి ఎంతో ప్రయోజనం అని పేర్కొన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, పేద ప్రజల ఆర్థిక అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, కార్యదర్శి ప్రభాకర్ తదితరులు ఉన్నారు.



# 282 జీవోను రద్దు చేయాలి

- రోడ్డుపై ధర్నా

**చిన్నశంకరంపేట జులై 09 (సిరి న్యూస్) :** 282 జీవోను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గౌరీ అద్వర్యంలో బుధవారం చిన్నశంకరంపేట మండల పరిషత్ కార్యాలయానికి ఎదురుగా మెదక్- చేగుంట రహదారిపై సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గౌరీ ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి 8 గంటల పని 10 గంటలకు పెంచుతూ, కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి పట్ల నిరసన వ్యక్తం చేశారు.

# బీఎల్ఓలు విధులను సక్రమంగా నిర్వహించాలి

- చేగుంట తహసీల్దార్ శ్రీకాంత్



**చేగుంట, జూలై 09 (సిరి న్యూస్) :** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు నమోదు చేయాలని చేగుంట తాసిల్దార్ శ్రీకాంత్ అన్నారు. బుధవారం చేగుంట పట్టణ కేంద్రం లోని రైతు వేదికలో, ఉమ్మడి చేగుంట తహసిల్దార్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో బిఎల్ వోలకు, ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ బిఎల్ఓలు, తమకు అప్పగించిన పనులను సక్రమంగా నిర్వర్తించాలని, ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు, దేశవ్యాప్తంగా బిఎల్వోలకు, శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ముఖ్యంగా గ్రామాల్లో ఎవరైనా ఊరు విడిచి వెళ్ళిపోతే, వారి పేరును తొలగించాలని సూచించారు. ఎవరైనా మరణించిన వారు ఉంటే వారి పేర్లను సైతం తొలగించాలని స్పష్టం చేశారు. ప్రతి బూత్ లెవెల్ అధికారి ఇంటింటికి, తిరుగుతూ సర్వే నిర్వహించి, వారి వివరాలను సేకరించాలని, ఎవరైనా పేరు నమోదు గాని వ్యక్తులు ఉంటే వారి పేర్లను ఓటర్ లిస్టులో నమోదు చేయాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో చేగుంట తాసిల్దార్ శ్రీకాంత్, నార్సింగి తాసిల్దార్ కరీముల్లా , మసాయి పెట్ తాసిల్దార్ వసంత, ఉమశంకర్, మధుసూదన్, శ్రీనివాస్, వెంకటేశ్వర్, ఎలక్షన్స్ సూపర్వైజర్లు, రెవెన్యూ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నూతన పీఆర్ ఎస్ఐ ఛైర్మెన్‌ని కలిసిన విద్యార్థి నాయకులు

**అల్లాదుర్గం. జులై 9 (సిరి న్యూస్) :** బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా యాదగిరి పి.ఆర్.ఎస్.ఐ హైదరాబాద్ చాప్టర్ నూతన ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా డా యాదగిరి నీ బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బాన్సువాడ వేదాంత్ మౌర్య , పూర్వ (ఎం ఎస్ ఎఫ్) ములుగు జిల్లా అధ్యక్షులు, జర్నలిజం విద్యార్థి నాయకుడు మద్దునూరి మధు లు ఈ సందర్భంగా వేదాంత్ మౌర్య మాట్లాడుతూ గత పదిహేను సంవత్సరాలుగా సంస్థలో సభ్యునిగా మొదలైన ప్రస్థానం నేడు హైదరాబాద్ చాప్టర్ చెర్మన్ గా బాధ్యతలు చేపట్టడం చాల సంతోషంగా ఉందని అలాగే అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో గత 13 సంవత్సరాలుగా బాధ్యత యుతంగా విద్యార్థిని విద్యార్థుల కోసం ఎంతో కృషిచేస్తు వారి భవిష్యత్తు కోసం బంగారు బాటలు వేస్తున్న యాదగిరి సార్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తు మీరు మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు..





# ఆరోగ్యం ఎంతో ముఖ్యం

- టీయూడబ్ల్యుజే జిల్లా అధ్యక్షుడు రంగాచారి

**సిద్దిపేట టౌన్, జూలై 9 (సిరి న్యూస్) :** సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వచ్చే ఈ నెల 27 న నిర్వహించబోయే మూడవ ఎడిషన్ హాఫ్ మారథాన్ రన్ గోడపత్రికను ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో టియుడబ్ల్యుజే జిల్లా అధ్యక్షుడు రంగాచారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హాఫ్ మారతాన్ రన్ కు జర్నలిస్టుల సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. అందరికీ ఆరోగ్యం పంచడమే లక్ష్యంగా..ముఖ్యంగా యువతలో మాదకద్రవ్యాల నిర్మూలనకు అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలు చేస్తున్న సిద్దిపేట అసోసియేషన్ సభ్యులకు మా సహకారం ఉంటుందన్నారు. ఇప్పటికే హాఫ్ మారతాన్ డిజిటల్ లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులు ఆసక్తి గల అభ్యర్థులు ప్రతినిత్యం వివిధ రకాల వ్యాయామాలు చేస్తున్నవారు ఈ రన్ లో పాల్గొనాలన్నారు. జర్నలిస్టులు అందరూ కూడా ఈ రన్ లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సిద్దిపేట ఆఫ్ మారథాన్ రన్ సిద్దిపేట పట్టణ అందాలను ప్రపంచానికి పరిచయం చేసేదిగా ఉంటుందని..అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉంటున్నటువంటి క్రీడాకారుల్లో మారతాన్ పరుగు తెలియజేయుటకు, ప్రోత్సాహపరిచేందుకే హాఫ్ మారథాన్ రన్ నిర్వహిస్తున్నారన్నారు. ఇది గ్రామీణ క్రీడాకారులకు గొప్ప అవకాశం అన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టులు పాతర్ల వెంకటేశ్వర్లు,రఘు, సంజీవరెడ్డి, మైసారెడ్డి, రంగధాంపల్లి శ్రీనివాస్ మజ్జు ,రాజు, వెంకటేశం, రామ్ రెడ్డి, సాయి, ఇంద్రశేఖర్, చారి, పర్సరాములు సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు రాజు, నారాయణరెడ్డి అశోక్ జీవన్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, కృష్ణారెడ్డి, చారి పాల్గొన్నారు.

# ఘనంగా సీతక్క జన్మదిన వేడుకలు

**దౌల్తాబాద్, జూలై 9 (సిరి న్యూస్) :** మహిళా సంఘాల ఆధ్వర్యంలో సమాఖ్య భవనంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.మహిళలంతా కలిసి కేక్ కట్ చేసి సీతక్కకు శుభాకాంక్షలు తెలియజేశారు. సీతక్క ప్రజా జీవితంలో మంచి పనులను కొనసాగించడానికి వీలుగా దేవుడు శక్తిని, మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలని మహిళలు ఆకాంక్షించారు. ఏపీఎం యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పడాల రాములు, ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్,టీపీసీసీ సోషల్ మీడియా



రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంచమి వినోద్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాంబాబు,సీసీలు,సీఏలు తదితరులున్నారు.

# విద్యార్థులు స్వేచ్ఛగా చదువుకోవాలి

- ఉన్నత శిఖరాలకు ఎదగాలి
- అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్



**సిద్దిపేట రూరల్, జూలై 9 (సిరి న్యూస్):** గురుకుల విద్యార్థులు స్వేచ్ఛగా చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ కోరారు. పాత ఇస్లామియా కాలేజీలో కొనసాగుతున్న తెలంగాణ అల్పసంఖ్యాకుల బాలికల గురుకుల పాఠశాల,జూనియర్ కళాశాలలను బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మికంగా పరిశీలించారు. వంట గదిని, స్టోర్ గదిని పరిశీలిస్తూ నాణ్యమైన ఆహార పదార్థాలు మాత్రమే వాడాలని..కాలం చెల్లిన పదార్థాలు వాడకూడదని హెచ్చరించారు. తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడుతూ... మీకు ఎలాంటి సమస్యలు ఉన్నకూడా అన్ని పరిష్కరిస్తానని..మంచి వాతావరణంలో స్వేచ్ఛగా చదువుకుని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత కుమార్, ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పడాల రాములు



**దౌల్తాబాద్, జూలై 9 (సిరి న్యూస్) :** ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పడాల రాములు అన్నారు.బుధవారం మహిళా సమైక్య కార్యాలయంలో ప్రభుత్వం ఇందిరమ్మ మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఇందిరా మహిళ శక్తి సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పడాల రాములు హాజరై మాట్లాడారు. ప్రభుత్వం మహిళల ఆర్థిక స్వావలంబనకు అనేక పథకాలు తీసుకొచ్చిందని,స్వయం ఉపాధి, బ్యాంకు లింకేజి రుణాలు,వడ్డీ లేని రాయితీ రుణాలు,ఆర్టీసీ బస్సుల కోసం పెట్టుబడి,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల మరమ్మతు చేయడంతో పాటు పలు కార్యక్రమాలు మహిళల ద్వారానే చేపడుతుందన్నారు.ఈ అవకాశాలు వినియోగించుకోని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం యాదగిరి,మండల ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంచమి వినోద్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాంబాబు తదితరులన్నారు.

# సార్వత్రిక సమ్మె విజయవంతం

- **సీపీఎంకు మద్దతు తెలిపిన హమాలి సంఘం యువకులు**



**వెల్దుర్తి జులై 9 (సిరి న్యూస్):** దేశంలోని కార్మిక వర్గాన్ని పెట్టుబడిదారులకు తాకట్టు పెట్టి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెనక్కి తీసుకోవాలని కార్మిక సంఘం, హమాలి సంఘం యువకులు డిమాండ్ చేశారు. ఈ సమ్మె ద్వారా నైనా ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రైవేటు కరణ నిలుపుదల చేయాలని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ స్కీమ్ వర్కర్లకు చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని కనీస వేతనం ఇరువై ఆరు వెయ్యిలు, ఉండాలని ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలని పది గంటల జీవో రద్దు చేయాలని, వెల్దుర్తి మండలం సిపిఎం కు మద్దతుగా కార్మిక సభ్యులు, హమాలి సంఘం నాయకులు మద్దతుగా నిలిచి వెల్దుర్తి లోని దుకాణదారులను బందు చేపించి స్వచ్ఛందంగా ర్యాలీలో పాల్గొన్నారు.సిపిఎం నాయకులు లక్ష్మణ్, బాలేష్, యాదగిరి, ఏసు, ఎల్లం, హోమాలి సంఘం నాయకులు సత్యం, నర్సింలు, బాబు, పాల్గొన్నారు.

# కన్నుల పండువగా రథోత్సవం



**పెద్దశంకరంపేట జూలై 9 (సిరి న్యూస్) :** ఆషాడ శుద్ధ ఏకాదశి ఉత్సవాలను పురస్కరించుకొని పెద్ద శంకరంపేట లోని అతి పురాతనమైన శ్రీ రుక్మిణి విఠలేశ్వర ఆలయం లో రథోత్సవం వైభవంగా జరిగింది ఉదయం నుంచి భక్తులు స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు అనంతరం ఆలయ కమిటీ గ్రామ ప్రజలు ప్రత్యేక పూలతో అలంకరించిన రథోత్సవమును భజన కీర్తనల మధ్య గ్రామపుర వీధుల గుండ్రంగా శ్రీ రుక్మిణి విఠలేశ్వర స్వామి ఊరేగింపు నిర్వహించారు ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన వితరణ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యతలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అప్పులు తీర్చలేక యువకుడి ఆత్మహత్య



**మనోహరాబాద్, జులై 9 (సిరి న్యూస్) :** చేసిన అప్పులు తీర్చలేక తాగుడుకు బానిసైన యువకుడు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం మండలంలోని కూచారం గ్రామంలో చోటుచేసుకుంది. సికింద్రాబాద్ రైల్వే పోలీస్ పండరీ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన డబ్బు ప్రవీణ్ 25 మద్యానికి బానిసై అప్పులు చేసి తీర్చలేక ఈ ఘటన చేసుకున్నట్లు తెలిపారు. తన తండ్రి చంద్రయ్య గత రెండు నెలల క్రితం మరణించాడు. తల్లి కుమారుడు ప్రవీణ్ ఇద్దరు ఉంటున్నారు. గ్రామంలో పలుమార్లు వాటర్ ట్యాంక్ వెంకి చనిపోతానని తల్లిని భయపెట్టేవాడని తెలిపారు. ఈ క్రమంలో కూచారం గ్రామ శివారులో ఉన్న రైల్వే ట్రాక్ వద్ద ఆత్మహత్య చేసుకోవడానికి రైల్వే పట్టాపై తలపెట్టి పడు కోగా రైలు ఢీకొట్టడంతో మొండెం పట్టాల మధ్యలో పడి తల పట్టాల అవతలి భాగంలో పడింది. దీంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీస్.

# పురుగుల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి

- **మండల వ్యవసాధికారి రాజేష్**



**అల్లాదుర్గం. జూలై 9 (సిరి న్యూస్):** పత్తి పంటలో రసం పీల్చే పురుగుల పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాజేష్ సూచించారు. బుధవారం మండలంలోని ముప్పారం గ్రామంలో పత్తి పంటలను పరిశీలించారు. సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వల్ల పత్తి పంటపై రసం పీల్చే పురుగుల ఉద్ధృతి ఎక్కువగా ఉందని రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నివారణ కోసం పసుపు రంగు జిగురు అట్టలు ఎకరాకి 10, 12 పత్తి చేనులో పెడితే పురుగులు పసుపు రంగు ఆకర్షణకు జిగురు ఆట్టల పై అతుక్కుని చనిపోతాయ ని తెలియజేశారు. పురుగుల నివారణ కోసం ఎసిఫేట్ 300 గ్రాములు, పిప్రోనిల్ 400-600 గ్రాముల మందును 200 లీటర్ల నీటితో కలిపి పిచికారి చేస్తే రసం పిలిచే పురుగులు నశిస్తాయని రైతులకు సూచించారు. గ్రామ విస్తరణ అధికారి రాజు, రైతులు నాగరాజు వీరేశం బాల్య నాయక్ ఉన్నారు.

# నీటి సమస్యను తీర్చిన పీఏసీఎస్ చైర్మన్

- **చింతల వెంకట్ రామ్ రెడ్డి**

**శివంపేట్ జూలై 9 (సిరి న్యూస్) :** శివంపేట మండల కేంద్రం కొంతన్ పల్లి లోని గంగపుత్ర కాలనీలో నీటి సమస్య ఉన్నదని గ్రామస్తులు మరియు గంగపుత్ర కాలనీ సభ్యులు శివంపేట్ మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే వారి కోరిక మేరకు తన సొంత నిధులతో 40,000 వేల సింగిల్ ఫేస్ మోటర్, మరియు కేబుల్ విరాళంగా పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట రామిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల నరేష్, పెంట ముత్యాలు, పెద్దపల్లి రాములు, పెంట సత్తి, జోగులు గౌడ్, పెద్దపల్లి అంజయ్య, రాయల్లీ సత్య నారాయణ, నాగేష్, మరియు కొంతన్ పల్లి గ్రామ పెద్దలు చింతల వెంకటరామిరెడ్డి యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఏకగ్రీవంగా నార్సింగి నూతన ప్రెస్ క్లబ్ ఏర్పాటు

**నార్సింగి, జులై 9 (సిరి న్యూస్) :** నార్సింగి నూతన ప్రెస్ క్లబ్ ను మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా కూచంగారి రాఘవేందర్ (మన తెలంగాణా), ప్రధాన కార్యదర్శి గా సలీం షేక్ (సిరి న్యూస్), ఉపాధ్యక్షుడిగా జనగామ అనిల్ గౌడ్ (తెలంగాణ పత్రిక) (టీ న్యూస్), కార్యదర్శి గా రాచర్ల నరేందర్ (మీ టీవీ), కోశాధికారిగా సల్లెంద్రి అరుణ్ కుమార్ యాదవ్ (టీ న్యూస్) లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాఘవ మాట్లాడుతూ ప్రజలకు అధికారులకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను తీర్చేందుకు కృషి చేస్తానని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.






Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.